

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను


సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం
సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 124 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | బుధవారం 6 నవంబర్ 2024 | వెల : 4/-

## టీచర్ ఉద్యోగార్థులకు గుడ్‌న్యూస్

- రెండో టెట్ నోటిఫికేషన్ వచ్చేసింది..
- నవంబర్ 5 నుంచి 20వ తేదీ వరకు దరఖాస్తులు
- ఇప్పటికే మే నెలలో ఒకసారి టెట్ నిర్వహించగా మరో మారు నోటిఫికేషన్ విడుదల చేయటం విశేషం.



## జనసేన అందరి పార్టీయా, కాదా?

- పవన్ కల్యాణ్‌పై మంద కృష్ణ మాదిగ తీవ్ర ఆగ్రహం
- మూడో మంత్రి వేరే సామాజిక వర్గం నుంచి ఎందుకు లేదని ప్రశ్న
- ఎన్నికల సమయంలో సీటు కోరితే ఇవ్వలేదని ఆవేదన
- పవన్ కల్యాణ్ మీద తమ ఆవేదన ఇప్పటిది కాదన్న మంద కృష్ణ
- హోంశాఖపై పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలను తప్పుబట్టిన మంద కృష్ణ






## ప్రైవేట్ ఆస్తుల స్వాధీనం కుదరదు!

- చారిత్రాత్మక తీర్పును వెల్లడించిన 'సుప్రీం'..
- 8:1 మెజారిటీతో సుప్రీంకోర్టు ఈ తీర్పు
- రాజ్యాంగంలోని ఆర్టికల్ 39(బి) ప్రకారం ప్రతి ప్రైవేటు ఆస్తిని కమ్యూనిటీ ఆస్తిలో భాగంగా పరిగణించలేమని స్పష్టం
- చట్టాలు, విధానాల రూపకల్పనలో రాజ్యాంగం నిర్దేశించిన మార్గదర్శకాలను ప్రభుత్వాలు పాటించాలని ఈ ఆర్టికల్ చెబుతుంది
- ప్రైవేట్ యాజమాన్యంలోని ఆస్తులు ఉమ్మడి ప్రయోజనాల కోసం ప్రభుత్వాలు స్వాధీనం చేసుకోవచ్చు




## రాహుల్ గాంధీకి ఆరు గ్యారంటీలపై సమాధానం చెప్పే దమ్ముందా?

- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్
- ఏం సాధించాలని మహారాష్ట్ర ఎన్నికల్లో తెలంగాణ కాంగ్రెస్ యాడ్స్ ఇస్తోంది
- కేసీఆర్ ను మించిపోయిన కాంగ్రెస్.
- మాజీ సర్పంచుల పక్షాన బీఆర్ఎస్ ఆందోళన సిగ్గు చేటు
- చంపినోడే సంతాప సభ పెట్టినట్లుంది
- కాంగ్రెస్ అగ్రనేత అల్లుడి కోసమే మూసీ పునరుజ్జీవం.
- 15 వేల కోట్లు ఖర్చయ్యే ప్రాజెక్టుకు లక్షన్నర కోట్లు ఖర్చు చేయాలనుకోవడమేంది?

కరీంనగర్

రాష్ట్రానికి విచ్చేస్తున్న కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీకి 6 గ్యారంటీలకు సమాధానం చెప్పే దమ్ముందా? అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. దేశమంతా పాదయాత్ర చేశానని చెప్పుకున్న రాహుల్ గాంధీకి ధైర్యముంటే 6 గ్యారంటీలపై తెలంగాణలో పాదయాత్ర చేయాలని సవాల్ విసిరారు. - మిగతా3లో

# నేటి నుంచి కులగణన సర్వే



- బీసీ జనాభా గణాంకాల సేకరణకు ప్రత్యేకంగా కమిషన్ ఏర్పాటు చేయాలని హైకోర్టు సూచన మేరకు ప్రభుత్వం ఉత్తర్వుల విడుదల
- నెలరోజుల్లో కమిటీ రిపోర్టు సమర్పించాలని ప్రభుత్వం ఆదేశం
- రాష్ట్రంలో బీసీ జనాభా లెక్కలను శాస్త్రీయమైన పద్ధతిలో తేల్చాలని హైకోర్టు సూచన


హైదరాబాద్

కులగణనను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది కాంగ్రెస్ ప్రభుత్వం. రేపటి నుంచి తెలంగాణ వ్యాప్తంగా కులగణన సర్వే ప్రారంభం కానున్న తరుణంలో సర్వం సిద్ధం చేశారు. ఈ క్రమంలోనే బీసీ జనాభా గణాంకాల సేకరణకు ప్రత్యేకంగా కమిషన్ ఏర్పాటు చేయాలని హైకోర్టు సూచన మేరకు ప్రభుత్వం ఉత్తర్వుల విడుదల చేసింది. బీసీ కులగణనకు డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కమిషన్ చైర్మన్‌గా రిటైర్డ్ ఐఏఎస్ భూసాని వెంకటేశ్వర్ రావును నియమించారు. నెలరోజుల్లో కమిటీ రిపోర్టు సమర్పించాలని ప్రభుత్వం ఆదేశించింది. రాష్ట్రంలో బీసీ జనాభా లెక్కలను శాస్త్రీయమైన పద్ధతిలో తేల్చాలని హైకోర్టు సూచించింది. దీని కోసం 2 వారాల్లో డెడికేటెడ్ కమిషన్‌ను నియమించాలని అక్టోబర్ 30న ఆదేశించింది. హైకోర్టు ఆదేశాలతో ప్రభుత్వం వారం రోజుల్లోనే ఈ కమిషన్ ను నియమించింది.డిసెంబర్ 9లోగా బీసీ కులగణన - మిగతా3లో



## కెనడాది నిరాధార ఆరోపణలు చేస్తోంది

- మూడు విషయాలు చెప్పాలనుకుంటున్నా...!
- కెనడాపై జైశంకర్ తీవ్ర ఆగ్రహం
- భారత దౌత్యవేత్తలపై నిఘా పెట్టిందని... ఇది సరికాదని మండిపాటు
- అతివాద శక్తులకు రాజకీయాల్లో చోటు కల్పిస్తున్నారని విమర్శ



## పార్లమెంట్ శీతాకాల సమావేశాల షెడ్యూల్ ఖరారు

- నవంబర్ 25 నుంచి డిసెంబర్ 20 వరకు జరగనున్న సమావేశాలు
- పార్లమెంట్ ఉభయ సభల సంయుక్త సమావేశానికి ఆమోదం తెలిపిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ప్రకటన
- మరోవైపు విపక్షాలు జమిలి ఎన్నికలు, వక్ఫ్ సవరణ బిల్లు-2024ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి
- దీంతో విపక్షాలు, అధికార ఎన్డీయే కూటమి సభ్యుల మధ్య పార్లమెంట్‌లో వాడి వేడి చర్చ సాగే అవకాశం

# కులగణన ద్వారా అన్ని కులాలకు న్యాయం

- కులాల వారీగా జనాభా లెక్కిస్తే తరాలుగా నష్టపోతున్న వారికి తగిన ప్రాతినిధ్యం
- భారతదేశంలో కులవ్యవస్థ చాల బలంగా ఉంది
- అగ్రకులాలకు ఎప్పుడూ కుల వ్యవస్థ అనేది కనిపించదు
- కుల వ్యవస్థ అన్ని రంగాల్లో ఉంది
- కుల వ్యవస్థపై కీలక వ్యాఖ్యలు చేసిన రాహుల్ గాంధీ



హైదరాబాద్

తెలంగాణలో కులగణనపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. కులగణన ద్వారా అన్ని కులాలకు న్యాయం జరుగుతుందని రాహుల్ అన్నారు. కులాల వారీగా జనాభా లెక్కిస్తే తరాలుగా నష్టపోతున్న వారికి తగిన ప్రాతినిధ్యం దొరుకుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. హైదరాబాద్ బోయిన్‌పల్లిలోని గాంధీ ఐడియాలజీ కేంద్రంలో కులగణనకు సంబంధించి పౌరహక్కులు, మేధావులతో నిర్వహించిన సభలో రాహుల్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సహా పలువురు మంత్రులు, మేధావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. భారతదేశంలో కులవ్యవస్థ చాల బలంగా ఉందని అన్నారు. అగ్రకులాలకు ఎప్పుడూ కుల వ్యవస్థ అనేది కనిపించదని చెప్పారు. కులగణన ద్వారా ఏళ్లుగా నష్టపోతున్న వారికి న్యాయం జరుగుతుందని అన్నారు. కుల వ్యవస్థ అన్ని రంగాల్లో ఉందని.. రాజకీయ, న్యాయ వ్యవస్థలోనూ అది బలంగా పాతుకుపోయిందని చెప్పుకొచ్చారు. కుల వ్యవస్థ అనేది కొంత మంది ఆత్మ విశ్వాసం దెబ్బతీస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీని వల్ల యువత సైతం ముందుకు వెళ్లలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయని రాహుల్ గాంధీ చెప్పారు.



## సర్వే నుండి ప్రభుత్వ ఉపాధ్యాయులను మినహాయించండి

- కుటుంబ సర్వేకు టీచర్ల సేవలను ఉపయోగించడం విద్యా హక్కు చట్టం ఉల్లంఘననే
- ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకే పాఠశాలలు నిర్వహించాలనేది ఈ ఉత్తర్వుల సారాంశంగా కనిపిస్తున్నది
- మీ పాలన పుణ్యమా అని ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలపై ఉన్న నమ్మకం రోజురోజుకీ దిగజారుతున్నది

హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం రేపట్నుంచి చేపట్టబోయే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నుండి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులను మినహాయించాలని డిమాండ్ చేస్తూ సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్ రావు బహిరంగ లేఖ రాశారు. రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కోసం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల సేవలను - మిగతా3లో

# ప్రైవేట్ ఆస్తుల స్వాధీనం కుదరదు!

ప్రైవేటు ఆస్తుల స్వాధీనం విషయంలో సర్వోన్నత న్యాయస్థానం మంగళవారం చారిత్రాత్మక తీర్పును వెలువరించింది. ప్రైవేటు యాజమాన్యంలో ఉన్న అన్ని ఆస్తులను ఉమ్మడి ప్రయోజనం కోసం ప్రభుత్వం స్వాధీనం చేసుకునేందుకు వీలులేదని సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం స్పష్టం చేసింది. 8:1 మెజారిటీతో సుప్రీంకోర్టు ఈ తీర్పును ఇచ్చింది. సీజేఐ జస్టిస్ చంద్రచూడ్‌తో పాటు మరో ఆరుగురు న్యాయమూర్తులు ఒకటి.. జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ సుధాన్షు ధూలియా వేర్వేరుగా మూడు తీర్పును రాశారు.

సీజేఐ జస్టిస్ చంద్రచూడ్, జస్టిస్ హృషికేశ్ రాయ్, జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ సుధాన్షు ధులియా, జస్టిస్ జేబీ పార్థీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రా, జస్టిస్ రాజేశ్ బిండాల్, జస్టిస్ ఎస్సీ శర్మ, జస్టిస్ ఏజీ మసీహ్ రాజ్యాంగ ధర్మాసనం పిటిషన్లపై విచారణ జరిపి తీర్పును వెలువరించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 39(బి) ప్రకారం ప్రతి ప్రైవేటు ఆస్తిని కమ్యూనిటీ ఆస్తిలో భాగంగా పరిగణించలేమని స్పష్టం చేసింది. చట్టాలు, విధానాల రూపకల్పనలో రాజ్యాంగం నిర్దేశించిన మార్గదర్శకాలను ప్రభుత్వాలు పాటించాలని ఈ ఆర్టికల్ చెబుతుందని.. ప్రైవేట్ యాజమాన్యంలోని ఆస్తులు ఉమ్మడి ప్రయోజనాల కోసం ప్రభుత్వాలు స్వాధీనం చేసుకోవచ్చని.. కానీ, ఒక వ్యక్తికి చెందిన ప్రతి వనరునూ ఉమ్మడి ప్రయోజనంగా పరిగణించబడదని.. అది భౌతిక అవసరాలకు తగినదని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.

దాంతో సుప్రీంకోర్టు 1978 నాటి ఏడుగురు న్యాయమూర్తుల ధర్మాసనం 4:3 మెజారిటీతో ఇచ్చిన తీర్పును పక్కనపెట్టింది. ఉమ్మడి ప్రయోజనాల కోసం ప్రభుత్వం అన్ని ప్రైవేట్




ఆస్తులను స్వాధీనం చేసుకోవచ్చని పేర్కొంది. ప్రత్యేక ఆర్థిక, సామ్యవాద భావజాలం స్ఫూర్తితో ప్రభుత్వం ప్రైవేట్ ఆస్తులను స్వాధీనం చేసుకోవచ్చని ఏడుగురు న్యాయమూర్తుల మెజారిటీ నిర్ణయం పేర్కొంది. సర్వోన్నత న్యాయస్థానం తాజా తీర్పుతో ప్రైవేట్ యాజమాన్యాల యాజమాన్యంలోని అన్ని వనరులను ఇకపై ప్రభుత్వం స్వాధీనం చేసుకునేందుకు వీలుండదు.

సుప్రీంకోర్టు తొమ్మిది మంది న్యాయమూర్తుల ధర్మాసనంలో ఇద్దరు న్యాయమూర్తులు భిన్నమైన నిర్ణయం తీసుకున్నారు. బెంచ్ నిర్ణయాన్ని జస్టిస్ బివి నాగరత్న పాక్షికంగా విభేదించగా.. జస్టిస్ సుధాన్షు ధులియా పూర్తిగా విభేదించారు. రాజ్యాంగం ప్రకారం, ఉమ్మడి ప్రయోజనాల కోసం ప్రైవేట్ యాజమాన్యంలోని అన్ని వనరులను స్వాధీనం చేసుకునే హక్కు ప్రభుత్వాలకు లేదని మంగళవారం 7:2 మెజారిటీ నిర్ణయంలో సుప్రీంకోర్టు పేర్కొంది. అయితే, కొన్ని కేసుల్లో ప్రభుత్వాలు ప్రైవేట్ ఆస్తులను క్లెయిమ్ చేసుకోవచ్చని సీజేఐ నేతృత్వంలోని తొమ్మిది మంది న్యాయమూర్తుల ధర్మాసనం పేర్కొంది.

# ఐదుగురు రెబల్స్‌పై ఉద్ధవ్ థాకరే వేటు

**ముంబై:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో తిరుగుబాటు అభ్యర్థుల బెడద ఈసారి ఎక్కువగా ఉంది. దీంతో బుజ్జగింపు, క్రమశిక్షణా చర్యల్లో ప్రధాన కూటమి పార్టీలు తలమునకలవుతున్నాయి. నామినేషన్లు ఉపసంహరించుకునేందుకు నిరాకరించిన ఐదుగురు తిరుగుబాటు అభ్యర్థులపై ఉద్ధవ్ థాకరే సారథ్యంలోని శివసేన మంగళవారంనాడు పార్టీ బహిష్కరణ వేటు వేసింది. పార్టీ టిక్కెట్లు ఇవ్వడానికి నిరాకరించడంతో ఈ ఐదుగురు నేతలు స్వతంత్ర అభ్యర్థుల ఎన్నికల బరిలోకి దిగారు. శివసేన (యూబీటీ) బహిష్కరణ వేటు పడిన నేతల్లో యవత్మాల్‌లోని వని జిల్లా హెడ్ విశ్వాస్ నాందేకర్. ఝురికి చెందిన చంద్రకాంత్ ఘుగుల్, మెరెగావ్ నేత సంజయ్ అవారి, బివాండీ ఈస్ట్ ఎమ్మెల్యే రూపేష్ మహత్రే, వనికి చెందిన ప్రసాద్ థాకరే ఉన్నారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందునే ఈ ఐదుగురు నేతలను పార్టీ నుంచి బహిష్కరించినట్టు శివసేన (యూబీటీ)




ఒక ప్రకటనలో తెలిపింది. మహత్రే సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ ఆయనకు ఈసారి పార్టీ టిక్కెట్ ఇవ్వలేదు. దీంతో ఆయన ఇండిపెండెంట్‌గా పోటీలోకి దిగారు. పద్నేకర్ సైతం వెర్సోవా నుంచి నామినేషన్‌ను ఉపసంహరించుకోలేదు. పలువురు ఇతర నేతలు కూడా ఇంటిపెండెంట్లుగా నామినేషన్లు వేసినప్పటకీ వారిని పార్టీ ఒప్పించి నామినేషన్లు ఉపసంహరించుకునేలా చేసింది. ఏక్‌నాథ్ షిండే శివసేన, అజిత్ పవార్ ఎన్‌సీపీ, బీజేపీతో కూడిన మహాయుతి కూటమి, కాంగ్రెస్, శరద్‌పవార్ ఎన్‌సీపీ , ఉద్ధవ్ థాకరే వర్గం శివసేనతో కూడిన మహా వికాస్ అఘాడి (ఎంవీఏ) కూటమి మధ్యే ఈసారి ప్రధానంగా ఎన్నికల పోటీ నెలకొంది. అయితే రెబల్స్ బెడద వల్ల ఓట్లు చీలి పార్టీల గెలుపుపై ప్రభావం చూపే అవకాశం ఉండటంతో రెండు కూటమిలు తెరవెనుక నామినేషన్ల ఉపసంహరణకు ప్రయత్నాలు సాగించాయి. కొందరు అసంతృప్తి నేతలు ఆయా పార్టీలకు రాజీనామా చేశారు. ఎంవీఏ నుంచి 14 మంది నేతలు పార్టీ ఆదేశాలకు భిన్నంగా నామినేషన్లు వేయగా, ఆ తర్వాత కొందరు నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. ఈనెల 21న ఒకేవిడతలో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరుగనుండగా, 23న ఫలితాలు వెలువడతాయి.

# పార్లమెంట్ శీతాకాల సమావేశాల షెడ్యూల్ ఖరారు

పార్లమెంట్ శీతాకాల సమావేశాల షెడ్యూల్ వచ్చింది. నవంబర్ 25న సమావేశాలు ప్రారంభమవుతాయని, డిసెంబర్ 20 వరకు కొనసాగుతాయని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఇవాళ (మంగళవారం) ఎక్స్ వేదికగా ప్రకటించారు. " కేంద్ర ప్రభుత్వ సిఫార్సు మేరకు పార్లమెంటు ఉభయ సభల సంయుక్త సమావేశం ఏర్పాటు ప్రతిపాదనకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారు. నవంబర్ 25 నుంచి డిసెంబర్ 20, 2024 వరకు శీతాకాల సమావేశాలు జరుగుతాయి" అని ఆయన తెలిపారు. రాజ్యాంగం ఆమోదం పొందిన 75వ వార్షికోత్సవం సందర్భంగా నవంబర్ 26, 2024న సంవిధాన్ సదన్‌లోని సెంట్రల్ హాల్‌లో ఉభయ సభల సభ్యులతో ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తామని మంత్రి తెలిపారు. కాగా 'ఒకే దేశం, ఒకే ఎన్నికల' ప్రతిపాదన, శీతాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టనున్న వక్ఫ్ (సవరణ) బిల్లు-2024పై అధికార, విపక్షాల మధ్య వాడివేడిగా చర్చ జరగవచ్చని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి.

**శీతాకాల సమావేశాల్లో వక్ఫ్ (సవరణ) బిల్లు**

వక్ఫ్ (సవరణ) బిల్లు-2024ను పార్లమెంటు శీతాకాల సమావేశాలలో ప్రవేశపెట్టి ఆమోదించనున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలిపారు. గుర్గావ్‌లోని బాద్‌షాపూర్ ప్రాంతంలో జరిగిన బీజేపీ ఎన్నికల ర్యాలీలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో వక్ఫ్ బోర్డు చట్టాన్ని పరిష్కరిస్తామని ఆయన అన్నారు. కాగా వక్ఫ్ బిల్లు సవరణలను బీజేపీ నేత జగదాంబికా పాల్ నేతృత్వంలోని



సంయుక్త పార్లమెంటరీ కమిటీ పరిశీలించింది. అయితే జగదాంబికా పాల్ ఏకపక్ష నిర్ణయాలు తీసుకున్నారని పార్లమెంటరీ కమిటీలో సభ్యులుగా ఉన్న ప్రతిపక్ష పార్టీల ఎంపీలు ఆరోపిస్తున్నారు. అదేవిధంగా భారత రాజ్యాంగాన్ని ఆమోదించి ఈ నవంబర్ 26 నాటికి 75 ఏళ్లు అవుతున్న సందర్భంగా ఆ రోజు పార్లమెంట్ ఉభయసభ ప్రత్యేక సంయుక్త సమావేశాన్ని నిర్వహించనున్నట్లు కిరణ్ రిజుజు తెలిపారు. 1949 నవంబర్ 26న రాజ్యాం గ సభ మన రాజ్యాంగాన్ని ఆమోదించిన న్యూఢిల్లీలోని సంవిధాన్ సదన్ సెంట్రల్ హాల్‌లో ఉభయ సభల సభ్యులు సమావేశం కానున్నారు. కాగా ఇదివరకూ నవంబర్ 26ను జాతీయ న్యాయ దినోత్సవంగా నిర్వహించేవారు. కానీ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 125వ జయంతిని పురస్క రించుకొని 2015 నుంచి నవంబర్ 26ను కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటించిన విషయం తెలిసిందే. మరోవైపు ఈ శీతాకాల సమావేశాల్లో జమిలి ఎన్నికలు, వక్ఫ్ సవరణ బిల్లు మొదలైనవి సభ ముందుకు రాబోతున్నట్లు తెలి సింది. ఈ సమావేశాల్లోనే వక్ఫ్ సవరణ బిల్లును ఆమోదిం పజేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇప్పటికే ప్రక టించారు. గురుగావ్ ఎన్నికల ప్రచారంలోనూ ఆయన ఈ అంశాన్ని ప్రస్తావించారు. మరోవైపు విపక్షాలు జ మిలి ఎన్నికలు, వక్ఫ్ సవరణ బిల్లు-2024ను తీవ్రంగా వ్యతి రేకిస్తున్నాయి. దీంతో విపక్షాలు, అధికార ఎన్డీయే కూటమి సభ్యుల మధ్య పార్లమెంట్‌లో వాడి వేడి చర్చ సాగే అవకాశం ఉంది.

# ఎన్నికల్లో పోటీపై శరద్ పవార్ సంచలన ప్రకటన

**బారామతి:** భవిష్యత్తులో జరిగే ఏ ఎన్నికల్లోనూ పోటీ చేయరాదని తాను అనుకుంటున్నట్టు నేషనల్ కాంగ్రెస్ పార్టీ సుప్రీం శరద్ పవార్ సంచలన ప్రకటన చేశారు. బారామతిలో ఎన్‌సీ (ఎస్‌పీ) అభ్యర్థి, తన మనుమడు యుగేంద్ర పవార్ తరఫు మంగళవారంనాడు ఎన్నికల ర్యాలీలో పవార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, 14 సార్లు తాను ఎన్నికల్లో పోటీ చేసానని, ప్రస్తుత రాజ్యసభ పదవీకాలం ముగిసిన తర్వాత పార్లమెంటరీ స్థానాన్ని విడిచిపెట్టాలా వద్దా అనే దానిపై ఆలోచిస్తానని చెప్పారు. ప్రజా సేవ చేసేందుకు ఎన్నికల్లో గెలవాల్సిన పని లేదని, కొత్త తరానికి బాధ్యతలు అప్పగించాల్సిన అవసరం ఉందని అన్నారు. "నేను అధికారంలో లేను. రాజ్యసభలో ఉన్నాను. మరో ఏడాదిన్నర పాటు పదవిలో ఉంటాను. ఇప్పటికే 14 సార్లు ఎన్నికల్లో పోటీ చేశాను. ఇంకెన్ని చేయాలి? ఎన్నికలు ఏవైనా ప్రజలు నన్ను గెలిపిస్తూనే వచ్చారు. ఇక ఎక్కడో




ఒకచోట ఆగాలి. కొత్త తరాన్ని ముందుకు తీసుకురావాలి. నేను పోటీకి దూరంగా ఉన్నంత మాత్రాన సామాజిక సేవ వదులుకున్నట్టు కాదు. సామాజిక సేవను కొనసాగిస్తూనే ఉంటాను. ముఖ్యంగా గ్రామీణ, గ్రామీణ ప్రాంతాలు, ఆదివాసీల కోసం పనిచేస్తా" అని పవార్ చెప్పారు.

**ఆయనకు బాధ్యత అప్పగిద్దామనుకున్నా..**

తన రాజకీయ జర్నీ గురించి పవార్ వివరిస్తూ, 30 ఏళ్ల క్రితం జాతీయ రాజకీయాలకే పరిమితమై, రాష్ట్ర బాధ్యతను అజిత్ పవార్‌కు అప్పగించాలనని అనుకున్నానని చెప్పారు. సుమారు ఈ 25-30 ఏళ్లు రాష్ట్ర బాధ్యత తానే మోయాల్సి వచ్చిందని, వచ్చే 30 ఏళ్ల కోసం ఏర్పాట్లు చేయాల్సి ఉందని అన్నారు. పవార్ రాజ్యసభ సభ్యత్వం 2026లో ముగియనుంది.

**పవార్ వర్సెస్ పవార్**

బారామతి నియోజకవర్గం పవార్ కుటుంబానికి ఏళ్ల తరబడి కంచుకోటగా నిలుస్తోంది. ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో కూడా కుటుంబ సభ్యుల మధ్యే పోటీ నెలకొంది. ఏడుసార్లు ఇక్కడి నించి ఎమ్మెల్యేగా ఎన్నికైన అజిత్ పవార్, ఆయన మేనల్లుడు యుగేంద్ర పవార్ ఇక్కడ ముఖాముఖీ తలబడుతున్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ఒకే విడతలో నవంబర్ 20న జరుగనుండగా, 23న ఫలితాలు వెలువడతాయి.

## కెనడాది నిరాధార ఆరోపణలు చేస్తోంది



కెనడా ప్రభుత్వంపై భారత విదేశాంగ మంత్రి జైశంకర్ తీవ్రస్థాయిలో మండి పడ్డారు. కెనడాలో ఓ హిందూ దేవాలయంపై ఖలిస్థానీ మద్దతుదారులు దాడి చేసిన విషయం తెలిసిందే. ఈ దాడి నేపథ్యంలో జైశంకర్ తీవ్రంగా స్పందించారు. కెనడాపై తాను మూడు విషయాలు చెప్పాలనుకుంటున్నానని... ఒకటి నిరాధార ఆరోపణలు చేస్తోందని, రెండోది భారత దౌత్యవేత్తలపై నిఘా పెట్టిందని, ఇది సరైనది కాదని కేంద్రమంత్రి అన్నారు. మూడోది మనమంతా చూస్తున్నామని, అందుకు ఈ వీడియోనే సాక్ష్యం అని ఆలయంపై దాడి ఘటనను ఉద్దేశించి అన్నారు. వీటన్నింటిని పరిగణలోకి తీసుకుంటే అతివాద శక్తులకు రాజకీయాల్లో చోటు కల్పిస్తున్నారనే విషయం తెలిసిపోతోందని విమర్శించారు. అమెరికా ఎన్నికల్లో ఎవరు గెలిచినా ఆ దేశంతో భారత్?కు సత్సంబంధాలు కొనసాగుతాయన్నారు. డొనాల్డ్ ట్రంప్‌తో సహా గత ఐదు ప్రభుత్వాల హయాంలో ఆ దేశంతో భారత్ మంచి సంబంధాలను కొనసాగించిందని వెల్లడించారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా ఇరుదేశాల మధ్య స్నేహం పురోగతి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## కమలా హారిస్ గెలుపు కోసం స్వగ్రామంలో ప్రత్యేక పూజలు



**తులసేంద్రపురం:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలా హారిస్ విజయం సాధించాలని కోరుకుంటూ ఆమె స్వగ్రామమైన తమిళనాడులోని తులసేంద్రపురంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక ప్రజలు కమలా హారిస్ గెలుపుకోసం అక్కడి అమ్మవారి ఆలయంలో పూజలు, ప్రార్థనలు చేశారు. హారిస్ తాతగారైన(తల్లికి తండ్రి) పీపీ గోపాలన్ వందేళ్ల క్రితం ఈ గ్రామంలో జన్మించారు. ఆ తర్వాత చెన్నైకి వెళ్లి ప్రభుత్వాధికారిగా రిటైరయ్యారు. కాగా, తులసేంద్రపురం గ్రామంలో హ్యారిస్ విజయం కోరుకుంటూ టెంపుల్ సెర్మనీలో స్థానికులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. తమ గడ్డపై పుట్టిన ఆడకూతురు అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించాలని కోరుకుంటూ ఆలయం వెలుపల స్థానిక రాజనీయనేత అరుల్‌మొళి సుధాకర్ ఒక బ్యానర్ ఏర్పాటు చేశారు. ఆలయంలో ఉన్న ఒక ఫలకంపై విరాళాలు ఇచ్చిన వారి పేర్లలో కమలా హారిస్, ఆమె తాతగారి పేర్లు కూడా ఉండటం విశేషం. కమలా హారిస్ తమలో ఒకరని, ఆమె గెలుస్తారని, ఆమె గెలుపును ప్రకటించగానే బుధవారంనాడు ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదానం చేస్తామని సుధాకర్ తెలిపారు. నాలుగేళ్ల క్రితమే తులసేంద్రపురం అంతర్జాతీయ దృష్టిని కూడా ఆకర్షించింది. 2020లో హారిస్ డెమొక్రటిక్ పార్టీ విజయం సాధించాలని కోరుకుంటూ స్థానికులు పూజలు చేశారు. అమెరికా ఉపాధ్యక్షురాలిగా ఎన్నికైనప్పుడు కూడా బాణసంచా కాల్చి, అన్నదానం చేస్తూ సందడి చేశారు.

## కచ్చితత్వంలేని సమాచారం..




ప్రముఖ వ్యక్తులు.. చారిత్రక కట్టడాలు.. ప్రముఖ ప్రదేశాలు.. ఇలా ఏ సమాచారం కావాలన్నా ముందుగా గుర్తొచ్చేది వికీపీడియా ఈ ఎన్‌సైక్లోపీడియా మనకు కావాల్సిన సమాచారాన్ని అందిస్తోన్న విషయం తెలిసిందే. అయితే, ఈ వికీపీడియాకు కేంద్రం నోటీసులు జారీ చేసింది. ఇందులో కచ్చితత్వం లేని సమాచారం ఉంటోందన్న ఫిర్యాదుల మేరకు నోటీసులు పంపింది. వికీపీడియాలో లభించే సమాచారంలో పక్షపాత ధోరణి, తప్పుడు సమాచారం ఉంటోందన్న ఆరోపణలపై కేంద్ర ప్రభుత్వం నోటీసులు జారీ చేసింది. వికీపీడియాలో వివిధ అంశాలకు సంబంధించి పక్షపాత ధోరణి కనిపిస్తోందని, కచ్చితత్వంలేని సమాచారం ఉంటోందని పలువురి నుంచి ఫిర్యాదులు అందాయి. దీంతో వికీపీడియాకు కేంద్రం నోటీసులు పంపించింది. చిన్న సంపాదకులకు, సంస్థలకు కూడా కంటెంట్‌పై ఎడిటోరియల్ నియంత్రణ ఉంటుందని... కానీ వికీపీడియాకు ఆ వ్యవస్థ ఎందుకు లేదని కేంద్రం ప్రశ్నించింది. వికీపీడియాను మధ్యవర్తిగా కాకుండా... పబ్లిషర్‌గా ఎందుకు పరిగణించకూడదని ప్రశ్నించింది. కొంతమంది వ్యక్తులతో కూడిన బృందానికి మాత్రమే ఈ పేజీల్లోని సమాచారంపై నియంత్రణ ఉందనే అభిప్రాయం ప్రజల్లో ఉందని పేర్కొంది. ప్రజలకు అందించే సమాచారంలో తమను ప్రచురణకర్తలుగా కాకుండా మధ్యవర్తులుగా చూడాలని వికీపీడియా చెబుతుండగా... కేంద్రం మాత్రం ప్రచురణకర్తగా ఎందుకు చూడవద్దని ప్రశ్నించింది. ఈ నోటీసులకు వికీపీడియా స్పందించిన తర్వాత కేంద్రం తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉంది. కాగా, ఇటీవలే వికీపీడియా న్యాయపరమైన చిక్కులు ఎదుర్కొంటోన్న విషయం తెలిసిందే. ప్రముఖ న్యూస్ ఏజెన్సీ ఏఎన్ఐ కూడా వికీపీడియాపై కోర్టును ఆశ్రయించింది. ఈ మేరకు దావా వేసింది. ఈ విషయంలో ఢిల్లీ హైకోర్టు వికీపీడియాపై ఆగ్రహం కూడా వ్యక్తం చేసింది.

## ముడా స్కామ్‌లో లోకాయుక్త నోటీసులు.. విచారణకు హాజరవుతానన్న సీఎం సిద్ధరామయ్య

ముడా స్కామ్‌లో లోకాయుక్త ఎదుట హాజరవుతానని కర్ణాటక సీఎం సిద్ధరామయ్య వెల్లడించారు. స్కామ్‌లో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆయనకు ఇటీవల లోకాయుక్త విచారణకు రావాలని సమన్లు జారీ చేసిన విషయం తెలిసిందే. హుబ్లీ ధార్వాడ్‌లో మంగళవారం ముఖ్యమంత్రి ఓ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా లోకాయుక్త ఎదుట హాజరవుతున్నారా? అని ఆయనను మీడియా ప్రశ్నించింది. దీనికి ఆయన బదులిస్తూ రేపు (బుధవారం) ఉదయం 10 గంటలకు వెళ్తున్నానని బదులిచ్చారు. ఈ నెల 6న విచారణకు రావాలని సిద్ధరామయ్యకు లోకాయుక్త సమన్లు పంపింది. ఇంతకు ముందు ఈ కేసులో సీఎం భార్య పార్వతిని అక్టోబర్ 25న విచారించారు. ఆమె సోదరుడు మల్లికార్జున స్వామితో పాటు దేవరాజులను విచారించింది. దేవరాజు వద్ద మల్లికార్జున స్వామి భూమిని కొనుగోలు చేసి తన సోదరి పార్వతికి బహుమతిగా ఇచ్చారు. అయితే, సీఎం సిద్ధరామయ్య ఎలాంటి తప్పు చేయలేదని.. ఆయనను చూసి ప్రతిపక్షాలు భయపడుతున్నాయని.. అందుకే ఆరోపణలు చేస్తున్నాయని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ముడా స్కామ్‌లో మాజీ కమిషన్ డీబీ నటేశ్‌ని ఈడీ ప్రశ్నించింది. విచారణ అనంతరం ఆయనను అదుపులోకి తీసుకున్నది. ముడా భూ కుంభకోణం కేసులో ఈడీ మానీలాండరింగ్ కోణం దర్యాప్తు చేస్తున్నది. కేసు విషయానికి మైసూర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీకి చెందిన 3.2 ఎకరాల భూమి విషయంలో కుంభకోణానికి సంబంధించింది. అయితే, వాస్తవానికి సతీమణి పార్వతికి 2010లో ఆమె సోదరుడు మల్లికార్జున స్వామి కేసరే గ్రామంలోని 3.2 ఎకరాల భూమిని గిఫ్ట్‌గా ఇచ్చారు. ఈ భూమిని ముడా సేకరించింది.

## రాహుల్ గాంధీకి ఆరు గ్యారంటీలపై

# సమాధానం చెప్పే దమ్ముందా?

-మొదటిపేజీ తరువాయి

ఎన్నికల హామీలతో కర్నాటక, తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ, మహారాష్ట్రలోనూ దొంగ హామీలు, అబద్దాలతో ఓట్లు దండుకోవాలని చూస్తోందన్నారు. తెలంగాణలో రుణమాఫీ చేసినట్లుగా, 6 గ్యారంటీలను అమలు చేస్తున్నట్లుగా, ఎంతో అభివృద్ధి చేసినట్లుగా గొప్పలు చెప్పుకుంటూ మహారాష్ట్రలో అన్ని పేపర్లకు యాడ్స్ ఇవ్వడం సిగ్గు చేటన్నారు. గతంలో కేసీఆర్ ఇట్లనే తెలంగాణ సొమ్మును మహారాష్ట్ర, పంజాబ్ లకు పంచారని.. కాంగ్రెస్ నేతలు ఆయనను మించిపోయారని మండిపడ్డారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గంలోని రుద్రంగి మండల కేంద్రానికి విచ్చేసిన బండి సంజయ్ కుమార్ జిల్లా అధ్యక్షులు ప్రతాప రామక్రిష్ణ, రాష్ట్ర నాయకులు చెన్నమనేని వికాస్ రావులతో కలిసి రూ. 22 లక్షల విలువైన ఎంపీ లాడ్స్, ఉపాధి హమీ నిధులతో వివిధ అభివృద్ది పనులకు శంకు స్థాపన చేశారు. పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. స్థానిక లక్ష్మీనర్సింహాస్వామి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా బండి సంజయ్ ఏమన్నారంటే.

**రాహుల్ గాంధీ రాకపై..**

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇయాళ ఏ ముఖం పెట్టుకుని తెలంగాణకు వస్తున్నారు? వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తానని హామీ ఇచ్చి మోసం చేశారు. రాష్ట్రానికి వస్తున్న రాహుల్ గాంధీ ఆ విషయంపై మాట్లాడే దమ్ముందా.? 6 గ్యారంటీలపై పాదయాత్ర చేసే దమ్ముందా? ప్రజలకిచ్చిన హామీలపై సమాధానం చెప్పిన తరువాతే రాహుల్ గాంధీ తెలంగాణకు రావాలి.



**సీఎం రేవంత్ రెడ్డి మూసీ పాదయాత్ర చేసేందుకు సిద్ధమవడంపై,...**

నా పాదయాత్రలో మూసీ వద్దకు వెళ్లిన. విషం కక్కుతున్న నీళ్లను కళ్లారా చూసిన. ఆ విషపు నీటి కోరల్లో చిక్కుకుని యాదాద్రి జిల్లా ప్రజలు ఏ విధంగా విలవిల్లాడుతున్నారో. సాగు నీరు సంగతి దేవుడెరుగు, తాగు నీటి కోసం నీళ్లు కొనుక్కొని, వాటర్ ప్లాంట్ ద్వారా తెచ్చుకునేందుకు ఏ విధంగా బాధలు పడుతున్నరో చూసిన. మూసీని ప్రక్షాళన చేయాలని బీజేపీ మొదటి నుండి కోరుతోంది. కానీ ఆ పేరుతో పేదల ఇండ్లను కూల్చొద్దన్నదే మా డిమాండ్. అట్లాగే మూసీని అడ్డుపెట్టుకుని లక్షన్నర కోట్ల దోపిడీని ఆపాలన్నదే మా డిమాండ్. 15 వేల కోట్లతో ఖర్చయ్యే ప్రాజెక్టుకు లక్షన్నర కోట్లకు పెంచి కమిషన్లు దండుకోవడానికి మేం వ్యతిరేకం. తెలంగాణ నిండా అప్పుల్లో మునిగిపోయింది. బీఆర్ఎస్ చేసిన అప్పులను తీర్చేందుకు గంటకు 3 కోట్ల మిత్తి కట్టాల్సి వస్తోందని మీ మంత్రులే మొత్తుకుంటున్నరు. ఆర్ధిక పరిస్థితి అస్తవ్యస్తంగా ఉంది జీతాలకే ఇబ్బందిగా ఉందని చెబుతున్నరు. అట్లాంటప్పుడు మళ్లీ లక్షన్నర కోట్ల అప్పు తెచ్చి జనంపై రుద్దడం ఎంత వరకు కరెక్ట్? కాంగ్రెస్ అగ్రనేత కుటుంబానికి కాంట్రాక్ట్ కట్టబెట్టడానికి తెలంగాణ ప్రజల జీవితాలను ఫణంగా పెడతారా? కాళేశ్వరం పేరుతో కేసీఆర్ కుటుంబం లక్ష కోట్లు దోచుకుంటే. మీరు లక్షన్నర కోట్లు దోచిపెట్టడానికి మూసీని వాడుకుంటారా?

**మహారాష్ట్ర ఎన్నికల సందర్భంగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అక్కడ అన్ని పత్రికలకు ఫుల్ పేజీ యాడ్స్ ఇవ్వడంపై.**

తెలంగాణలో 6 గ్యారంటీలను అమలు చేస్తున్నమని, రుణమాఫీ చేసినమని ఊదరగొడుతూ మహారాష్ట్రలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ పేరుతో కోట్ల రూపాయల యాడ్స్ ఇచ్చింది. కేసీఆర్ కూడా ఇట్లనే మహారాష్ట్ర ఎన్నికల్లో ఖర్చు చేసిండు. పంజాబ్ రైతులకు పప్పు బెల్లాల మాదిరిగా పంచిండు. తెలంగాణ రైతులను అరిగోస పెట్టిండు. మీరు అంతకు మించి దోచుకుంటున్నరు. ఒకవైపు ఢిల్లీ పెద్దలకు కప్పం కడుతూ ఇంకోవైపు మహారాష్ట్ర ఎన్నికలకు తెలంగాణ పైసలను వాడుకుంటరా? సిగ్గుండాలే...

ఎంత దుర్మార్గమంటే... 6 గ్యారంటీల అమలు కాలేదు రుణమాఫీ పూర్తి కాలేదు. ఇంకా 20 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేయాల్సి ఉందని వ్యవసాయ శాఖ మంత్రే ప్రకటించిండు. కానీ మహారాష్ట్రలో మాత్రం రుణమాఫీ చేసినం. 6 గ్యారంటీలను అమలు చేస్తున్నమని గొప్పలు చెబుతూ యాడ్స్ ఇస్తారా? మహారాష్ట్ర చెవిలో పూలు పెడదామనుకుంటున్నారా? దొంగ హామీలతో అధికారంలోకి వచ్చి కర్నాటక, తెలంగాణ ప్రజలను మోసం చేసినట్లుగానే ఇప్పుడు మహారాష్ట్ర ప్రజలను మోసం చేసేందుకు కాంగ్రెస్ నేతలు సిద్ధమవ్వడం సిగ్గు చేటు. తెలంగాణ సమాజం కాంగ్రెస్ మోసాలను గ్రహించాలని కోరుతున్నా.


# నేటి నుంచి కులగణన సర్వే

-మొదటిపేజీ తరువాయి

పూర్తి చేయనున్నట్లు తెలుస్తోంది. బీసీ వర్గాల్లోని కులాలు, వాటి ఉపకులాల లెక్క తేల్చబోతున్నారు. వారి సామాజిక, ఆర్థిక, రాజకీయ స్థితిగతుల వివరాలను సైతం సేకరించనున్నారు. మొత్తం 60 రోజుల్లో ప్రక్రియ పూర్తి కానున్నట్లు అధికారిక వర్గాలు చెబుతున్నాయి. కులగణనకు అవసరమైన ప్రొఫార్మాను బీసీ కమిషన్ ఇప్పటికే తయారు చేసింది. దాదాపు 54 నుంచి 64 ప్రశ్నలతో ప్రశ్నావళిని సిద్ధం చేసినట్టు సమాచారం.రాష్ట్ర వ్యాప్తంగా ఒకే దశలో బీసీ గణన చేపట్టి పూర్తి వివరాలను సేకరించనున్నారు అధికారులు. ఈప్రక్రియ త్వరగా పూర్తి చేస్తామంటున్నారు. ఇందుకు దాదాపు 80 వేల మంది ఎన్యుమరేటర్లు, 10 వేల మంది సూపర్ వైజర్లు అవసరమవుతారని అంచనా వేస్తున్నారు. ఇప్పటికే సిబ్బందికి హైదరాబాద్‌లో మాస్టర్ ట్రైనింగ్ పూర్తి అయ్యింది. ఈ శిక్షణ తీసుకున్న వారంతా జిల్లాల్లో ఇతర సిబ్బందికి అవగాహన కల్పిస్తారు. కులగణన పూర్తి చేసి..ఆ వివరాలను కంప్యూటర్‌లో పొందపరుస్తారు. ఏ రోజు వివరాలను ఆ రోజే ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. జిల్లాల కలెక్టర్లు బాధ్యతలను పర్యవేక్షిస్తారు. మొత్తం వివరాలను బీసీ కమిషన్ పరిశీలించి.. వాటిని క్రోడీకరించి స్థానిక సంస్థల్లో బీసీలకు కల్పించాల్సిన రిజర్వేషన్లను సూచిస్తూ ప్రభుత్వానికి రిపోర్టును సమర్పించనుంది.

**హైదరాబాద్ లో రాహుల్**

కాంగ్రెస్ హైకమాండ్ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది కులగణన కార్యక్రమం. బుధవారం నుంచి తెలంగాణ వ్యాప్తంగా ఈ కార్యక్రమం మొదలుకానుంది. ఈ నేపథ్యంలో మంగళవారం హైదరాబాద్‌కు రానున్నారు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ. కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ



రాయ్‌బరేలి నుంచి మంగళ వారం సాయంత్రం హైదరాబాద్‌కు రానున్నారు. ప్రత్యేక విమానంలో నేరుగా బేగంపేట్ విమానాశ్రయానికి చేరుకున్నారు.అక్కడి నుంచి రోడ్డు మార్గంలో ట్రావెల్ చేసి సాయంత్రం ఐదున్నర గంటలకు బోయన్ పల్లిలో గాంధీ ఐడియాలాజీ సెంటర్‌కు వెళ్లారు. గంటన్నరపాటు కులగణనపై జరిగిన సదస్సులో 400 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన కవులు, కళాకారులు, మేధావులు హాజరవుతారు. కులగణనపై మేధావులు, వివిధ సంఘాల నుంచి వివరాలు అడిగి తెలుసున్నారు.ఈ నేపథ్యంలో బోయిన్‌పల్లిలో గాంధీ ఐడియాలజీ సెంటర్‌లో విస్తృతంగా ఏర్పాటు చేపట్టారు.సదస్సు వేదికపై రాహుల్ తోపాటు సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి, పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్, రాష్ట్ర ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షీ మాత్రమే అవకాశం ఇచ్చారుతెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం ప్రమాణ స్వీకారానికి హాజరయ్యారు రాహుల్‌గాంధీ. దాదాపు ఏడాది తర్వాత హైదరాబాద్‌కు అగ్రనేత రావడంతో భారీ ఎత్తున స్వాగతం పలికారు. అనంతరం రాత్రి ఏడున్నర గంటలకు హైదరాబాద్ నుంచి నేరుగా ఢిల్లీకి వెళ్లారు రాహుల్‌గాంధీ.

# కేవలం బ్లాక్ మెయిల్ దందా కోసమే 'హైడ్రా'

**హైదరాబాద్ :** కేవలం బ్లాక్ మెయిల్ దందా కోసమే హైడ్రాను రేవంత్ రెడ్డి సర్కార్ ఏర్పాటు చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. హైడ్రా నిర్ణయాల కారణంగా భూములు అమ్ముడుపోవడం లేదని బిల్డర్లు బాధపడుతున్నారని కేటీఆర్ తెలిపారు. శ్రీనగర్ కాలనీలో తెలంగాణ రియల్టర్స్ ఫోరమ్ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. ప్రస్తుతం బిల్డర్లు కనీసం పర్మిషన్లు కూడా తీసుకోవటం కష్టమైపోతోంది. ఇటీవల ఒక పెద్ద బిల్డర్ వచ్చి మరో ఏడాదిలో పరిస్థితి మారకపోతే ఎంతో మంది చిన్న బిల్డర్లు చితికిపోతారని చెప్పారు. శక్తికి మించిన పెట్టుబడులు పెట్టాం. కానీ మా భూములు అమ్ముడుపోవటం లేదని బాధపడ్డారు. ఎందుకు ఈ పరిస్థితి వచ్చిందంటే ప్రజల చేతుల్లో డబ్బులు లేకుండా ఈ ప్రభుత్వం చేస్తోందని కేటీఆర్ తెలిపారు.

రియల్ ఎస్టేట్ రంగం గురించి నా కన్నా ఎక్కువ ఎవరికి తెలుసని ముఖ్యమంత్రి అన్నాడు. మంత్రి పదవి గురించి అడిగితే గుంపు మేస్త్రి మాదిరిగా పనిచేస్తా అన్నాడు. మరి 11 నెలలు అయ్యింది. ఇప్పటివరకు రియల్ ఎస్టేట్ కు సంబంధించి ఒక్క మంచి నిర్ణయం తీసుకోలేదు. హైడ్రా అనే పేరుతో ఆలోచన లేకుండా చేస్తున్నారు. కేవలం బ్లాక్ మెయిల్ దందా కోసం దాన్ని పెట్టారు. ప్రాజెక్ట్‌కు లేక్ వ్యూ అని పేరు పెట్టాలంటే భయపడుతున్నారు. పర్మిషన్ కావాలంటే అది గాలిలో దీపం మాదిరిగా అయ్యింది. ప్రాజెక్టులు రద్దు చేస్తున్నాడు, కొత్త ప్రాజెక్టులు లేవు, బిల్డర్లను బెదిరించి డబ్బులు కావాలని అంటున్నాడు. ఎందుకంటే ఆయన ఢిల్లీకి



పంపించాలని కేటీఆర్ ఆరోపించారు.

మార్కెట్‌లో ఎవరి దగ్గరా డబ్బులు లేని పరిస్థితిని తీసుకొచ్చారు. నేను చెప్పేవన్నీ నిజాలని రేవంత్ రెడ్డికి కూడా తెలుసు. మా మీద కోపంతో వేల మంది కడుపులు కొట్టొద్దు. మంచి పనులు చేయండి. రైతు బంధు వేస్తే మళ్లీ ఆ డబ్బు ప్రభుత్వానికే ట్యాక్స్ రూపంలో వస్తుంది. రేవంత్ రెడ్డికి ఏం తెలియదు. తెలియదన్న విషయం కూడా ఆయనకు తెలియదు. కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో నో ఎల్ఆర్ఎస్, నో బీఆర్ఎస్ అని అన్నారు. కానీ ఇప్పుడు ముక్కు పిండి మరీ ఎల్ఆర్ఎస్ వసూలు చేస్తున్నారు. రియల్ ఎస్టేట్ రంగంలో ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు మీకు తెలియాలి. హెచ్ఎండీఏ పరిధిలో రిజిస్ట్రేషన్లను రద్దు చేశారు. ఇది మధ్యతరగతి ప్రజలకు ఎంతో నష్టం చేస్తుంది. ఎఫ్టీఎల్ లాంటి ప్లేస్‌లో కూడా రిజిస్ట్రేషన్లు జరిగాయి. ప్రభుత్వంలో ఒక చేయి ఏం చేస్తుందో.. మరో చేయికి తెలియదు. అందుకే రియల్ ఎస్టేట్ ఏజెంట్లు ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను తెలుసుకోవాలి. దానికి సంబంధించి ప్రభుత్వాన్ని ప్రశ్నించాలి. మేము మీకు సంబంధించిన సమస్యలపై శాసన సభలో ప్రభుత్వంపై పోరాటం చేస్తాం కేటీఆర్ స్పష్టం చేశారు.

హైడ్రా పేరుతో అనాలోచితంగా కూల్చివేయటంతో ఓ గర్భిణీ మహిళ 40 ఏళ్లు ఎలా ఈఎంఐ కట్టాలని ప్రశ్నించింది. మరి దీనికి హైడ్రానా, మున్సిపల్ శాఖనా? ముఖ్యమంత్రా? ఎవరు సమాధానం చెబుతారు. రెరాతో మాట్లాడుతూ లీగల్ ఒపీనియన్ తీసుకొని తెలంగాణ రియల్టర్స్ ఫోరమ్ మరింత బలపడాలి. మళ్లీ ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్ గెలవటం ఖాయమని రేవంత్ రెడ్డికి కూడా తెలుసు. మేము అధికారంలో ఉన్నప్పుడు ప్రతీకార చర్యలంటూ పిచ్చి పిచ్చి ఆలోచనలు చేయలేదు. ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి చేయాలని భావించాం. ప్రభుత్వం తన ఆలోచనను మార్చుకొని ప్రజలకు మంచి చేస్తే నిర్మాణాత్మక ప్రతిపక్షంగా సహకరిస్తాం. ప్రభుత్వం ఇలాగే మొండిగా వ్యవహరిస్తే మాత్రం ప్రధాన ప్రతిపక్షంగా మేము పోరాటం చేస్తూనే ఉంటామని కేటీఆర్ తేల్చిచెప్పారు.

## టీచర్ ఉద్యోగార్థులకు గుడ్‌న్యూస్

**హైదరాబాద్ :** ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ నోటిఫికేషన్ విడుదలైంది. అన్నట్టుగానే ప్రభుత్వం ఏడాదిలోనే రెండో సారి టెట్ నోటిఫికేషన్ ఇవ్వటం విశేషం. గత మే లలో తొలిసారి టెట్ నోటిఫికేషన్ ఇచ్చిన సర్కారు. తాజాగా మరో మారు నోటిఫికేషన్ ఇచ్చింది. వచ్చే ఏడాది జనవరిలో టెట్ నిర్వహించనున్నట్టు ప్రకటించింది. 2025 జనవరి 1వ తేదీ నుంచి 20వ తేదీ వరకు కంప్యూటర్ బేస్డ్ పరీక్షను నిర్వహించనున్నారు. టెట్ రాసేందుకు ఆన్లైన్లో దరఖాస్తులు. అభ్యర్థులు నవంబర్ 5 నుంచి 20వ తేదీలోపు టెట్ రాసేందుకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని డైరెక్టర్ స్కూల్ ఎడ్యుకేషన్ స్పష్టం చేశారు. పాఠశాల విద్యా అధికారిక వెబ్ సైట్లో మరింత సమాచారం పొందవచ్చని పేర్కొన్నారు. ఆగస్టులో జాబ్ క్యాలెండర్ విడుదల సందర్భంగా ప్రభుత్వం ఏడాదికి రెండు సార్లు టెట్ నిర్వహిస్తామని ప్రభుత్వం తెలిపిన విషయం తెలిసిందే. ఇప్పటికే మే నెలలో ఒకసారి టెట్ నిర్వహించగా మరో మారు నోటిఫికేషన్ విడుదల చేయటం విశేషం. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇప్పటి వరకు ఆరు సార్లు టెట్ పరీక్షలు నిర్వహించగా జనవరిలో జరిగేది ఏడోసారి కానుంది.

టెట్ రాసేందుకు అర్హత. టెట్ పేపర్-1కు డీఈడీ, పేపర్-2కు బీఈడీ పూర్తి చేసిన వారు అర్హులు. స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందేందుకు టెట్ అర్హత ఉండాలని చెబుతుండటంతో వేల మంది ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు కూడా పరీక్షకు హాజరుకానున్నారు. టెట్ ప్రవేశపెట్టిన నాటి నుంచి ఇప్పటి వరకు తొమ్మిది సార్లు పరీక్షలు నిర్వహించగా జనవరిలో పదోసారి జరగనుంది. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత గత మే పరీక్షతో కలుపుకొని ఆరుసార్లు పరీక్షలు జరిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే రెండోసారి టెట్‌ను నిర్వహిస్తుండటం విశేషం.

## జనసేన అందరి పార్టీయా, కాదా?



జనసేన అందరి పార్టీయా? లేక ఒకటి రెండు కులాల పార్టీయా? అని ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను ప్రశ్నించారు. కూటమి కేబినెట్లో జనసేన తరఫున ముగ్గురికి మంత్రి పదవులు దక్కాయని గుర్తు చేశారు. ఇందులో పవన్ కల్యాణ్, నాదెండ్ల మనోహర్‌కు మంత్రి పదవులు ఇవ్వడాన్ని తాము అర్థం చేసుకోగలమని... కానీ మూడో మంత్రి పదవిని మాత్రం బీసీకో... ఎస్సీకో... ఎస్టీకో ఇవ్వాలి కదా అన్నారు. నాయకుడిగా మీరు, మీరు కష్టకాలంలో ఉన్నప్పుడు నాదెండ్ల మనోహర్ మీ వెంటే ఉన్నారు కాబట్టి ఆయనకు ఇవ్వడాన్ని కూడా తప్పుబట్టనని చెప్పారు. కానీ మూడో పదవి ఇతర సామాజిక వర్గాలకు ఇవ్వాల్సిందన్నారు. అప్పుడే సామాజిక న్యాయం పాటించినట్లు అవుతుందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఉమ్మడి తూర్పుగోదావరిలో రెండు సీట్లను, ఉమ్మడి కడప జిల్లాలోని రైల్వేకోడూరులో జనసేన పోటీ చేసిందని, ఇక్కడ ఏదో ఒకచోట నుంచి తమ సామాజిక వర్గానికి పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని తాము పవన్ కల్యాణ్‌ను కోరామన్నారు. మూడు ఎస్సీ స్థానాలలో తాము ఒక్కటైనా ఇవ్వాలని కోరితే వాటిని మాలలకు ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పుడే తాము తమ అసంతృప్తిని వ్యక్తం చేశామని... కలిసి ఆవేదన వెళ్లగక్కుతామంటే అపాయింట్‌మెంట్ ఇవ్వలేదన్నారు.

**పవన్ మీద మా ఆవేదన ఇప్పటిది కాదు**

పవన్ కల్యాణ్ అందరికీ పెద్దన్న పాత్ర పోషించాలనుకుంటే ఆ పార్టీ తరఫున బీసీ లేదా ఎస్సీ లేదా ఎస్టీలకు మంత్రి పదవి ఇవ్వలేదని ప్రశ్నించారు. జనసేన కేవలం కాపులకు మాత్రమే పెద్దన్నగా కనిపిస్తోందని... మాకు అయితే ఆయన పెద్దన్న కాదని విమర్శించారు. పవన్ కల్యాణ్ మీద తమ ఆవేదన ఇప్పటిది మాత్రమే కాదన్నారు.

**హోంశాఖపై పవన్ వ్యాఖ్యల మీద స్పందించిన మంద కృష్ణ**

హోంమంత్రి అనిత శాఖ మీద పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యల మీద మంద కృష్ణ స్పందించారు. పవన్ కల్యాణ్ శాఖలో ఏదో తప్పు జరిగితే మరో మంత్రి మాట్లాడటం సమంజసమేనా? అని ప్రశ్నించారు. ఆయన శాఖలో ఏదో లోపం జరిగితే... మరో మంత్రి కల్పించుకొని... పవన్ కల్యాణ్ వద్ద ఉన్న శాఖ నేను నడిపి చూపిస్తానని అంటే ఎలా ఉంటుంది? అని చురక అంటించారు. కేబినెట్ అంటే కుటుంబమన్నారు. హోంశాఖపై ఆయన చేసిన వ్యాఖ్యలను మంద కృష్ణ తప్పుబట్టారు.

## సర్వే నుండి ప్రభుత్వ ఉపాధ్యాయులను మినహాయించండి



-మొదటిపేజీ తరువాయి

వినియోగించాలని ప్రభుత్వం నిర్ణయించడం విద్య హక్కు చట్టం ఉల్లంఘననే. 36,559 ఎస్జీటీలను, 3414 మంది ప్రధానోపాధ్యాయులను ఈ సర్వేలో భాగం చేస్తూ నవంబర్ 1వ తేదీన విద్యాశాఖ విడుదల చేసిన ఉత్తర్వులు నిబంధనలకు విరుద్ధం. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకే పాఠశాలలు నిర్వహించాలనేది ఈ ఉత్తర్వుల సారాంశంగా కనిపిస్తున్నదని హరీశ్‌రావు పేర్కొన్నారు.

మీ పాలన పుణ్యమా అని ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలపై ఉన్న నమ్మకం రోజురోజుకీ దిగజారుతున్నది. మీ నిర్లక్ష్యం, అనాలోచిత నిర్ణయాలు విద్యార్థులు, తల్లిదండ్రులకు తోడు ఉపాధ్యాయులకు శాపాలుగా మారుతున్నాయి. ఇప్పుడు కుటుంబ సర్వే పేరుతో టీచర్లు, విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తూ, విద్యావ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారు. విద్యాహక్కు చట్టం ప్రకారం, ఉపాధ్యాయులను జనాభా గణన లెక్కలు, ప్రకృతి వైపరీత్యాలలో సహాయ విధులు, పార్లమెంటు, రాష్ట్ర శాసన సభ, స్థానిక ప్రభుత్వాలకు జరిగే ఎన్నికలకు సంబందించిన విధులకు మాత్రమే వినియోగించాలని స్పష్టం చేస్తుంది. ఇవి కాకుండా మరేఇతర పనులకు వినియోగించకూడదని విద్యా హక్కు చట్టం నిర్దేశిస్తుంది. ఈ నిబంధనలకు విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం కుల గణన కోసం ఉపాధ్యాయులను వినియోగించుకోవడం విద్యా హక్కు చట్ట ఉల్లంఘన కిందికి వస్తుందని హరీశ్‌రావు తెలిపారు. ప్రభుత్వ బడులలో చదివే పిల్లల తల్లిదండ్రులు అత్యధిక శాతం కూలినాలి చేసుకునే వారే. అకస్మాత్తుగా ఒంటి పూట బడులు నడపడం వలన పిల్లలకే కాకుండా తల్లిదండ్రులకు కూడా ఇబ్బందులు ఉంటాయి. పిల్లల చదువులు కుంటుపడటంతో పాటు వారి భవిష్యత్తుపై ప్రభావం పడుతుంది. కాబట్టి, విద్యా హక్కు చట్టాన్ని దృష్టిలో ఉంచుకొని సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నుండి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులను మినహాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు తన లేఖలో పేర్కొన్నారు.

# సంపాదకీయం

## పర్యావరణం సామాజిక బాధ్యత

అంతర్జాతీయ పర్యావరణ దోపిడీ అనేది ఒక దేశం లేదా సంస్థ తన ఆర్థిక లాభం కోసం సహజ వనరులను దోచుకోవడం, దుర్వినియోగం చేయడం. ఇది ప్రధానంగా అడవుల నరికివేత, ఖనిజ సంపదను పెద్ద స్థాయిలో తవ్వుకోవడం, నీటి వనరులను అతిగా వినియోగించడం వంటి రూపాలలో ఉంటుంది. ఈ దోపిడీ వల్ల స్థానిక జీవజాలం, స్థానిక జనాభా తీవ్రంగా ప్రభావితం అవుతుంది. తక్కువ అభివృద్ధి చెందిన దేశాలు లేదా అభివృద్ధి చెందుతున్న దేశాలు, తమ పర్యావరణం మరియు వనరులను పరిరక్షించడానికి తగిన విధానాలను అనుసరించలేక పోతున్నాయి. ఇది ఆ దేశాల పర్యావరణాన్ని తీవ్ర స్థాయిలో నాశనం చేస్తోంది. ప్రపంచం మొత్తం పర్యావరణ సమస్యలతో కొట్టుమిట్టాడుతోంది. గ్లోబల్ వార్మింగ్, వాయు కాలుష్యం, నీటి ప్రదూషణ, జీవవైవిధ్యం నష్టం వంటి అనేక సమస్యలు మన జీవన విధానాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ఈ సమస్యలకు ప్రధాన కారణం అంతర్జాతీయ స్థాయిలో జరుగుతున్న పర్యావరణ దోపిడీ. ఒక దేశం లేదా సంస్థ తన ఆర్థిక ప్రయోజనాల కోసం ఇతర దేశాల సహజ వనరులను దోపిడీ చేయడం, తద్వారా స్థానిక ప్రజల జీవన విధానాలపై ప్రతికూల ప్రభావం చూపడం, పర్యావరణ దోపిడీకి ఉదాహరణలుగా చెప్పవచ్చు. ఈ సమస్యను అరికట్టేందుకు మరియు పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం ఒక నిర్దిష్ట దినాన్ని పాటిస్తారు. ఈ సందర్భంలో అంతర్జాతీయ పర్యావరణ దోపిడీ అంటే ఏమిటి, దాని ప్రభావాలు, నివారణ చర్యలు, మన బాధ్యతలు వంటి అంశాలను పరిశీలించడం అవసరం. అడవుల నరికివేత, భారీ పరిశ్రమల నెలకొల్పటం, రసాయనాల వాడకం వంటివి అనేక జంతువుల, వృక్షజాలం నివాసాలను ధ్వంసం చేస్తాయి. వీటి వల్ల అనేక జీవజాతులు అంతరించి పోతాయి. జీవవైవిధ్యం కనుమరుగవడం వల్ల పర్యావరణ సమతుల్యతలో గణనీయమైన మార్పులు వస్తాయి.పరిశ్రమల నుంచి ఉద్గారాలు, వ్యవసాయ రసాయనాలు, మరియు ఇతర వ్యర్థ పదార్థాలు నదులు, సముద్రాలు, వాయు మండలాన్ని కలుషితం చేస్తాయి. ఇది పర్యావరణానికి మాత్రమే కాకుండా, మన ఆరోగ్యానికీ ప్రమాదకరం. దీని వలన వాయు కాలుష్యం, నీటి కాలుష్యం, భూసమర్థవంతత తగ్గిపోవడం వంటి సమస్యలు తలెత్తుతాయి. వనరులను అతిగా వినియోగించడం, చెట్లను నరికివేయడం, గ్రీన్‌హౌస్ వాయువుల ఉద్గారాలను పెంచడం వలన వాతావరణంలో వేడి పెరుగుతోంది. దీని కారణంగా గ్లోబల్ వార్మింగ్ అనే సమస్య పెరిగి వాతావరణంలో అతివృష్టి, కరువు వంటి ప్రతికూల మార్పులు చోటు. చేసుకుంటున్నాయి. వాతావరణ మార్పు వల్ల వరదలు, కరువులు, అగ్ని ప్రమాదాలు వంటి సహజ వైపరీత్యాలు ఎక్కువగా సంభవిస్తున్నాయి. ఈ ప్రక్రియలతో పర్యావరణ నాశనం తక్షణమే కనిపించక పోయినా, దీర్ఘకాలంలో వీటి ప్రతికూల ప్రభావం పెద్ద స్థాయిలో ఉంటుంది. కాలుష్యం వల్ల మన ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు ఏర్పడతాయి. వాయు కాలుష్యం వల్ల శ్వాసకోశ వ్యాధులు, నీటి కాలుష్యం వల్ల నీటి ద్వారా వ్యాప్తిచెందే వ్యాధులు ప్రబలుతున్నాయి. శరీరంలో విష పదార్థాలు చేరటం వల్ల కేన్సర్, జన్యు వ్యాధులు వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలు కూడా ఉత్పన్నం అవుతున్నాయి. అంతర్జాతీయ పర్యావరణ దోపిడీని అరికట్టడానికి ప్రయత్నాలు జరిగాయి. పర్యావరణ పరిరక్షణ కోసం పలు అంతర్జాతీయ ఒప్పందాలు కుదిరాయి. టోక్యో ప్రోటోకాల్, పారిస్ ఒప్పందం వంటి ఒప్పందాలు ద్వారా వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు దేశాలు ఒక ప్రణాళికను అనుసరిస్తున్నాయి. ఈ ఒప్పందాలు పర్యావరణ పరిరక్షణకు దేశాల మధ్య సహకారాన్ని పెంపొందిస్తున్నాయి.ప్రతి దేశం పర్యావరణ పరిరక్షణ కోసం స్వంత చట్టాలను రూపొందిస్తోంది. వనరులను అధికంగా వినియోగించే సంస్థలపై నియంత్రణ విధించేలా చట్టాలు అమలు చేస్తున్నాయి. కాలుష్య నియంత్రణ, వనరుల పరిరక్షణ, రక్షణాత్మక చర్యలు తీసుకునేలా ప్రభుత్వాలు చట్టాలను రూపొందిస్తున్నాయి. పర్యావరణ అవగాహన కార్యక్రమాలు: పర్యావరణ పరిరక్షణపై ప్రజలలో అవగాహన పెంచేందుకు ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు మరియు ఇతర సంస్థలు జాగృతి కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి. పర్యావరణ సమస్యలను ప్రజలకు వివరించడం, అవగాహన కల్పించడం వల్ల ప్రజలు తమ జీవనశైలిని సవరించు కోవడానికి ఆసక్తి చూపిస్తారు. శిలాజ ఇంధనాలకు ప్రత్యామ్నాయంగా సౌరశక్తి, పవనశక్తి వంటి పునరుత్పాదక ఇంధనాలను వినియోగించడాన్ని ప్రోత్సహిస్తున్నారు. ఈ వనరులు పర్యావరణానికి హానికరమైన కర్బన ఉద్గారాలను తగ్గించడంలో సహాయ. పడతాయి. ప్రతి వ్యక్తి పర్యావరణ పరిరక్షణలో తన వంతు బాధ్యతను నిర్వర్తించాలి. వాహనాలను తక్కువగా వినియోగించడం, పునర్వినియోగ పదార్థాలు ఉపయోగించడం, నీటి వనరులను ఆదా చేయడం ద్వారా కాలుష్యాన్ని తగ్గించవచ్చు. పర్యావరణానికి మేలు చేసే మొక్కలను నాటి, వాటిని సంరక్షించడం ద్వారా వాయు కాలుష్యం తగ్గించవచ్చు.పర్యావరణానికి హాని కలిగించని ఉత్పత్తులను ఎంచుకోవడం, ప్లాస్టిక్ వంటి పదార్థాల వాడకాన్ని తగ్గించడం, మన పరిసరాల్లోని వారికి పర్యావరణ పరిరక్షణ యొక్క ప్రాముఖ్యతను వివరించడం చేపట్టాలి. అంతర్జాతీయ పర్యావరణ దోపిడీ ఒక తీవ్రమైన సమస్యగా మనముందుంది. దీనిని అరికట్టడానికి ప్రభుత్వాలు, సంస్థలు, మరియు ప్రజలు కలిసి కృషి చేయాలి. పర్యావరణాన్ని కాపాడడంలో ప్రతి ఒక్కరి బాధ్యత అత్యంత కీలకం. మనం పర్యావరణాన్ని కాపాడుకుంటేనే భవిష్యత్తు తరాలకు ఆరోగ్యకరమైన జీవనం అందించగలుగుతాం.

# క్యాన్సర్ ప్రాణాంతకం



శరీరంలోని ఏదైనా ఒక అవయవ భాగంలో కణజాలం అపరిమితంగా, నియంత్రణ లేకుండా పెరగడం, ఇతర కణజాలాలకు వ్యాపించడం కారణంగా ఆయా భాగాల్లో గడ్డలు లేదా రాచ పుండు ఏర్పడడాన్ని క్యాన్సర్ వ్యాధిగా పిలుస్తారు. అతి ప్రమాదకర, ప్రాణాంతక క్యాన్సర్‌కు సరైన చికిత్స లేదు. తొలి దశలో గుర్తించడం వల్ల చికిత్సతో నయం చేయవచ్చు. క్యాన్సర్ రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడమే మన చేతుల్లో ఉందని గమనించాలి. క్యాన్సర్ పట్ల పూర్తి అవగాహన, తీసుకోవలసిన జాగ్రత్తలు, చికిత్సా మార్గాలు, తెలి దశలో గుర్తించడం లాంటి పలు అంశాలను చర్చించే వేదికగా ప్రతి ఏట 07 నవంబర్ రోజున "జాతీయ క్యాన్సర్ అవగాహన దినం (నేషనల్ క్యాన్సర్ అవేర్‌నెస్ డే)"ను 2014 నుంచి పాటించుట ఆనవాయితీగా మారింది. క్యాన్సర్ చికిత్సలో వినియోగపడే రేడియేషన్ థెరపీకి అవసరమైన రేడియం, పొలోనియం రేడియోధార్మిక మూలకాలను కనుగొన్ననోబెల్ బహుమతి గ్రహీత మేడమ్ క్యూరీ జన్మదినం సందర్భంగా 07 నవంబర్ రోజున క్యాన్సర్ అవగాహన దినంగా పాటిస్తున్నాం. వందకు పైగా క్యాన్సర్ రకాలున్నాయి. వీటిలో రొమ్ము, నోటి, గర్భాశయ, ఊపిరితిత్తుల, క్లోమ, ప్రోస్టేట్, ఎముకలు, రక్తం లాంటి అవయవాల క్యాన్సర్లు ప్రధానమైనవి. క్యాన్సర్లలో కార్సినోమా (చర్మ, రొమ్ము, క్లోమ, ఇతర గ్రంథులకు), సర్కోమా (రక్తనాళాల, ఎముకల, కండరాల), మెలనోమా (చర్మ, పిగ్మెంట్), లింఫోమా (లింఫోసైట్స్), ల్యుకేమియా (రక్తం) అనబడే వర్గాలు ఉన్నాయి. క్యాన్సర్లలో క్లోమ లేదా పాంక్రియాటిక్ క్యాన్సర్ అతి ప్రమాదకరమైనదిగా గుర్తించబడింది. భారత్‌లో ప్రతి రోజు 1,300 మంది క్యాన్సర్ బారినపడి మరణిస్తున్నారు. మన దేశ పురుష?ో ఊపిరితిత్తుల క్యాన్సర్, మహిళల్లో గర్భాశయ క్యాన్సర్‌లు ప్రాణాంతకంగా మారుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా అసంక్రమిత వ్యాధులతో 71 శాతం మరణాలు నమోదు కాగా భారత్‌లో మాత్రం 63 శాతం మరణాలు సంభవిస్తుండగా, ఇందులో 9 శాతం మరణాలు క్యాన్సర్ వల్లనే నమోదు అవుతున్నాయి. 1975లో భారత ప్రభుత్వం ప్రారంభించిన "జాతీయ క్యాన్సర్ నియంత్రణ ప్రోగ్రామ్" ద్వారా క్యాన్సర్‌కు వైద్య సదుపాయాలను దేశవ్యాప్తంగా నెలకొల్పడం, 1984-85 నుంచి నివారణ చర్యలు/తొలి దశలో గుర్తించే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. ఆస్ట్రేలియా, న్యూజీలాండ్, హంగేరి, బెల్జియం, కెనడా, డెన్మార్క్, ఐర్లాండ్, అమెరికా లాంటి దేశాల్లో క్యాన్సర్ వ్యాధిగ్రస్తులు అధికంగా ఉన్నట్లు తేలింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ వివరాల ప్రకారం గరిష్టంగా 8.17 శాతం క్యాన్సర్ పేగులు భారత్‌లోనే ఉన్నట్లు పేర్కొనబడింది. భారత్‌లో 2.25 మిలియన్ల క్యాన్సర్ రోగులు ఉండగా, ప్రతి ఏట 1.1 మిలియన్ల కొత్త కేసులు బయట పడుతుండడం ప్రమాదకర హెచ్చరికగా భావించాలి. మన దేశంలో ప్రతి 8 నిమిషాలకు ఒక గర్భాశయ క్యాన్సర్ రోగి మరణిస్తున్నట్లు గణాంకాలు తెలుపుతున్నాయి. క్యాన్సర్ కేసుల్లో 66 శాతం వరకు ముదిరిన తర్వాతనే బయట పడడంతో ఆ రోగులను కాపాడడం కష్టం అవుతున్నది. భారతీయుల్లో ప్రతి 10 మందిలో ఒక్కరికి జీవితకాలంలో క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని, చనిపోయిన ప్రతి 15 మందిలో ఒక్కరు క్యాన్యర్ వ్యాధితో మరణిస్తున్నారని తెలుస్తున్నది. పొగాకు ఉత్పత్తుల దురలవాట్లతో నోటి, ఊపిరితిత్తుల క్యాన్సర్ కేసులు అధికంగా నమోదు కావడంతో పాటు భారతీయ మహిళల్లో రొమ్ము, గర్భాశయ క్యాన్సర్లు అధికంగా కనిపిస్తున్నాయి. వీటికి కోడు ఆల్కహాల్, మాదకద్రవ్యాలు, ఆహారలేమి, పోషకాహారలోపం, కాలుష్యం లాంటి కారణాలు కూడా క్యాన్సర్‌కు ఆజ్యం పోస్తున్నాయి. క్యాన్సర్ వ్యాధికి ఎలాంటి ముందస్తు లక్షణాలు కనిపించని కారణంగా తొలి దశలో గుర్తించడం కష్టంగా తోస్తున్నది. క్యాన్సర్ రోగ లక్షణాల్లో విరోచనాలు, దగ్గు, చర్మంపై మచ్చలు, ఉమ్మితే రక్తం పడడం, రక్తహీనత, రొమ్ములో గడ్డలు, మూత్ర సంబంధ మార్పులు, మలంలో రక్తం పడడం, బీజాల్లో గడ్డలు లాంటివి పేర్కొబడినవి. భారతంలో దాదాపు 50 శాతం క్యాన్సర్ కేసుల్లో రొమ్ము, గర్భాశయ, ఊపిరితిత్తుల, జీర్ణకోశ, పెద్ద పేగు క్యాన్సర్లు బయట పడుతున్నాయి. క్యాన్సర్ ప్రధాన చికిత్సల్లో ఇమ్యునోథెరపీ, రేడియోషన్ థెరపీ, కీమోథెరపీ, హార్మోన్ థెరపీ, టార్గెటెడ్ థెరపీ, స్టెమ్ సెల్ మార్పిడి, శస్త్ర చికిత్స, ప్రిసీషన్ మెజిసిన్ లాంటివి బహుళ ప్రచారంలో ఉన్నాయి. శరీర బరువు నియంత్రణ, పోషకాహారం, శారీరక శ్రమ, టీకాలు, క్రమం తప్పకుండా చెక్‌అప్‌లు, తీవ్రమైన ఎండ పడకుండా చూసుకోవడం, పొగాకు/ఆల్కహాల్ దురలవాట్లకు దూరంగా ఉండడం లాంటి జాగ్రత్తలు క్యాన్సర్ రోగం బారినపడకుండా అడ్డుకుంటాయి. శరీరంలోని ఏ భాగంలోనైనా గడ్డలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించడం తప్పనిసరి అని గమనించాలి. క్యాన్సర్ పట్ల అవగాహన కలిగి ఉండడం, జీవనశైలిని మార్చుకోవడం లాంటి చర్యలతో క్యాన్సర్‌ను తిప్పికొట్టి క్యాన్సర్ లేని ప్రపంచాన్ని నిర్మించే ప్రయత్నాలు చేద్దాం.

# ప్రభుత్వాలకు పట్టని వలస కార్మికులు

దేశ సరిహద్దులు దాటి అరబ్ గల్ఫ్ దేశాలలో సేవలందిస్తున్న వలస కార్మికులు భారతదేశానికి అపారమైన విదేశీ మారకద్రవ్యం ఆర్జించి పెడుతున్నారు. దేశ సరిహద్దుల్లో సేవలందిస్తున్న భారత సైనికుల మాదిరిగా వలస కార్మికులు కూడా దేశాభివృద్ధికి పాటుపడుతున్నారు. గల్ఫ్ దేశాలకు వలస వెళ్లే వారు 95% ఒంటరిగానే వెళుతున్నారు. తక్కువ వేతనం వలన కుటుంబాన్ని వెంట తీసుకెళ్ళలేరు. కార్మికులు తమ భార్యా బిడ్డలను, తల్లి దండ్రులను, కుటుంబాన్ని, కన్న ఊరును, దేశాన్ని వదిలి విదేశాల్లో ఒంటరిగా జీవిస్తున్నారు. వారి కుటుంబ సభ్యులు కూడా ఎడబాటుతో బాధపడుతు న్నారు. బతుకు తెరువు కోసం ఎడారి బాట పట్టిన 15 లక్షల మంది తెలంగాణ గల్ఫ్ వలస కార్మికుల, వారి కుటుంబాలవి దుర్భర జీవితాలు. వలస వెళ్లిన అభాగ్యులు ఎందరో వివిధ కారణాలలో గల్ఫ్ దేశాలలో అసువులు బాస్తున్నారు. ఆరు గల్ఫ్ దేశాలలో 89 లక్షల మంది భారతీయులు నివసిస్తుండగా ఇందులో సగటున రోజుకు పదిహేను మంది ఎన్నారైలు మృత్యువాత పడుతున్నారు. ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ కమ్యూనిటీ మెడిసిన్ అండ్ పబ్లిక్ హెల్త్ 2018లో విడుదల చేసిన నివేదిక ప్రకారం ఎన్నారైలు ఎక్కువగా హృదయ సంబంధిత సమస్యల కారణంగా మరణిస్తున్నారు. పగలు ఎండలో.. రాత్రి ఏసీ వాతావ రణంలో నివసించడం, శారీరక, మానసిక ఒత్తిడి, జీవన శైలి, నిద్ర లేమి, ఆహారపు అలవాట్లు, స్మార్ట్ ఫోన్ అధిక వినియోగం, ఆరోగ్య రక్షణకు తగిన చర్యలు తీసుకోకపోవడం లాంటి కారణాలు ఆకస్మిక మరణాలకు కారణాలని కొందరి అభిప్రాయం. గల్ఫ్ దేశాల్లో భారతీయుల బలవన్మరణాలు పెరుగుతున్నాయి. మానసిక, వ్యక్తిగత సమస్యలు, అప్పులు, కలలు కల్లలవడం, పనిలో ఒత్తిడి, అధమ స్థాయిలో జీవన పరిస్థితులు, సరిఅయిన వేతనాలు లేకపోవడం, భౌతిక దోపిడీ, మోసం, ద్రవ్యోల్బణం, ప్రియమైన కుటుంబ సభ్యులకు దూరంగా ఉండటం, ఒంటరితనం, సమస్యలను భావాలను పంచుకోవడానికి ఒక సర్కిల్ లేకపోవడం, వైవాహిక జీవితానికి దూరం, నిరాశ, మద్యానికి బానిస అవడము లాంటి కారణాలతో ఆత్మహత్యలకు పాల్పడుతు న్నారు. 2014 నుండి 2019 వరకు ఆరు సంవత్సరాల కాలంలో ఆరు అరబ్ గల్ఫ్ దేశాలలో 33,930 మంది ప్రవాస భారతీయులు మృతి చెందారని ప్రభుత్వం 20 నవంబర్ 2019 న లోక్ సభకు తెలిపింది. ఆరేళ్లలో సౌదీ అరేబియా (15,022), యుఏఈ (9,473), కువైట్ (3,580), ఓమాన్ (3,009), ఖతార్ (1,611), బహరేన్ (1,235) మంది ఎన్నారైలు చనిపోయినట్లు రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. విదేశాలలో ప్రమాదాల్లో మరణించిన భారతీయుల వివరాలను 3 డిసెంబర్ 2021 న ప్రభుత్వం లోక్ సభ లో వెల్లడించింది. గత మూడేళ్లలో 63 దేశాలలో 2,384 మంది ఎన్నారైలు ప్రమాదాలలో మృతి చెందారు. సౌదీ అరేబియా (683), యుఏఈ (370), కువైట్ (195), ఓమాన్ (94), ఖతార్ (60), బహరేన్ (44) ఆరు గల్ఫ్ దేశాలలో 1,446 మంది ప్రమాదాలలో మృతి చెందారు. ప్రపంచ వ్యాప్తంగా జరిగిన భారతీయుల ప్రమాద మరణాలలో గల్ఫ్ లోనే 61 శాతం సంభవించాయి. ఇదిలా ఉండగా గత మూడేళ్లలో నేపాల్ (227), ఫిలిప్పీన్స్ (153), మలేసియా (76), సింగపూర్ (55) మంది ప్రమాదాల్లో మృతి చెందారు. విదేశాల్లో 468 ప్రమాద పరిహార కేసులు పెండింగ్ లో ఉన్నాయి. కువైట్ (142), ఓమాన్ (127), సౌదీ అరేబియా (85), ఖతార్ (41), యుఏఈ (24) కేసులు పెండింగ్ లో ఉన్నాయి. విదేశాలలో కోవిడ్ వలన 4,048 మంది ఎన్నారైలు మృతి చెందారని ప్రభుత్వం 3 డిసెంబర్ 2021 న లోక్ సభ కు తెలిపింది. సౌదీ అరేబియా (1,154), యుఏఈ (894), కువైట్ (668), ఓమాన్ (551), బహరేన్ (200), ఖతార్ (109) ఆరు అరబ్ గల్ఫ్ దేశాలలో 3,576 మంది కోవిడ్ తో చనిపోయారు. అన్ని దేశాల మొత్తం మరణాలలో పోలిస్తే గల్ఫ్ లోనే 88 శాతం మంది కోవిడ్ తో మృతి చెందారు. 2015 నుండి 2019 వరకు అయిదు సంవత్సరాల కాలంలో 125 దేశాలలో మృతి చెందిన 21,930 మంది మృతదేహాల శవపేటికలను భారత్ కు తెప్పించామని ప్రభుత్వం 5 ఫిబ్రవరి 2020 న లోక్ సభకు తెలిపింది. వీటిలో అత్యధికం గల్ఫ్ దేశాలలో సంభవించడం గమనార్హం. శంషాబాద్ విమానాశ్రయం పోలీస్ స్టేషన్ రికార్డుల ప్రకారం.. ప్రతి సంవత్సరం దాదాపు 200 శవపేటికలు గల్ఫ్ దేశాల నుండి తెలంగాణకు చేరుతున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 2 జూన్ 2014 నుండి ఏప్రిల్ 2022 వరకు దాదాపు ఎనిమిదేళ్ల కాలంలో సుమారు 1,600 మంది తెలంగాణ వలస కార్మికుల శవపేటికలు రాష్ట్రానికి చేరుకున్నాయి.శవపేటికల కోసం నెలల తరబడి ఎదిరి చూడాల్సి వస్తున్నది. కొందరిని అక్కడే ఖననం చేస్తున్నారు. గల్ఫ్ దేశాల ఆసుపత్రుల మార్చురీ (శవాగారం) లలో వందలాది భారతీయుల మృతదేహాలు దిక్కులేక మగ్గుతున్నా యి. ఇదిలా ఉండగా... మృతుల కుటుంబాలను ఆదుకోవడానికి ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ. ఒక లక్ష చొప్పున ఎక్స్ గ్రేషియా (మృతధన సహాయం) ప్రకటిస్తూ 9 మే 2008 నాడు జీఓ నెం. 266 ను జారీ చేసింది. తర్వాతి కాలంలో గల్ఫ్ దేశాలలో వివిధ కారణాలతో చనిపోయిన పేద కార్మికులకు కూడా ఆర్థిక సహాయం చేయడం ప్రారంభమైంది. కొంత మందికి ఎక్స్ గ్రేషియా అందింది. తెలంగాణ రాష్ట్రానికి చెందిన 15 లక్షల మంది కార్మికులు గల్ఫ్ దేశాలలో నివసిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ప్రవాస భారతీయుల పాత్ర ముఖ్యంగా... గల్ఫ్ దేశాలలోని వలస కార్మికుల పాత్ర మరువలేనిది.ఇటీవల రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం గల్ఫ్ మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 5 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకుని, ఉత్తర్వులు జారీచేసింది. గల్ఫ్ బాధితులకు ప్రత్యేక ప్రజా వాణి, విజ్ఞప్తుల స్వీకరణ, పరిష్కార దిశగా అడుగులు వేస్తున్నది. ఎన్నారై పాలసీ (ప్రవాసీ విధానం) ఏర్పాటు చేయాలని, ఆరోగ్య బీమా, జీవిత బీమా, ప్రమాద బీమా, పెన్షన్ లాంటి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాలని గల్ఫ్ కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.

## నడిచే విజ్ఞాన సర్వస్వం

కపిలవాయి లింగమూర్తి (మార్చి 31, 1928 నవంబర్ 6, 2018) పాలమూరు జిల్లాకు చెందిన ప్రముఖ కవి, రచయిత, సాహితీ పరిశోధకుడు. పద్య రచనతో ఆయన ప్రస్థానం ఆరంభమైనా కథా రచన, విమర్శ ప్రక్రియతో వెలుగులోకి వచ్చారు. జానపద సాహిత్యం, పాలమూరు జిల్లా లోని దేవాలయాలపై విస్తృత పరిశోధనలు చేశాడు. 70 కి పైగా పుస్తకాలు రచించాడు. ఈయనకు కవి కేసరి అనే బిరుదు ఉంది. తెలంగాణా రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత తెలుగు విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేటు అందుకున్న తొలివ్యక్తి కపిలవాయి లింగమూర్తి.ఆయన అచ్చంపేట తాలుకా, బల్మూర్ మండలం, జినుకుంటలో మాణిక్యమ్మ, వెంకటాచలం దంపతులకు మార్చి 31, 1928కు సరియైన ప్రభవ నామ సంవత్సరం మాఘ శుద్ధ నవమి నాడు జన్మించారు. ఆయనకు రెండున్నరేళ్ళ వయసులో తండ్రి మృతి చెందడంతో మేనమామ పెద లక్ష్మయ్య దగ్గర పెరిగారు. పాఠశాల విద్యను ఉర్దూ మాధ్యమంలో పూర్తి చేశారు. ఆంధ్ర సారస్వత పరిషత్ పరీక్షలు రాసి తెలుగులో విశారద ప్రమాణ పత్రాన్ని సంపాదించారు. అనంతరం ఉస్మానియా విశ్వ విద్యాలయం నుంచి ఎం.ఏ. (తెలుగు) పట్టా పొంది 1954లో నాగర్‌కర్నూల్ జాతీయోద్యమ పాఠశాలలో తెలుగు పండితునిగా చేరారు. ఆ తర్వాత 1972 లో పాలెం శ్రీవేంకటేశ్వర ప్రాచ్య డిగ్రీ కళాశాలలో ఉపన్యాసకుడుగా చేరి దశాబ్దం పాటు సేవలందించి 1983లో ఉద్యోగ విరమణ పొందారు. లింగమూర్తి నడిచే విజ్ఞాన సర్వస్వంగా పేరుపొందారు. పలుగ్రంథాలు, పరిశోధనలు రచించి సాహితీవేత్తగా పేరుపొందాడు. కపిలవాయికి తెలుగు విశ్వవిద్యాలయం 26.8.2014 న గౌరవ డాక్టరేట్‌ను ప్రకటించింది. 30.08.2014 రోజున విశ్వవిద్యాలయం 13వ స్నాతకోత్సవంలో చాన్సలర్, రాష్ట్ర గవర్నర్ నరసింహన్ ఆయనకు గౌరవ డాక్టరేట్‌ను అందించారు. తెలంగాణ రాష్ట్రంలో తెలుగు యూనివర్సిటీ నుంచి తొలి గౌరవ డాక్టరేట్ పొందిన వ్యక్తిగా కపిలవాయికి ఈ ఘనత దక్కింది. 1954 నుంచి 1983లో పదవీ విరమణ పొందే వరకు నాగర్‌కర్నూల్ లోని జాతీయోన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేసి, అక్కడే స్థిరపడ్డారు. అనేక స్థలచరిత్రలు, దేవాలయాల కథలకు ఆయన ప్రాణంపోశారు. మొత్తం 70 రచనలు ముద్రితమయ్యాయి. 11రచనలు ద్విముద్రితాలు, 25 రచనలు ముద్రించాల్సి ఉంది.సమైక్యరాష్ట్రంలో తెలంగాణ కవులు, సాహితీ వేత్తలకు అన్యాయం జరిగింది. జీవోలు తెలుగులో రావాలి. పాఠశాలల్లో తెలుగు బోధించాలి అని సూచనలు చేశారు. ఆయన శతాధిక రచనలు చేశాడు. కపిలవాయి లింగమూర్తి కావ్యాలు, గీతాలు, శతకాలు, వచన సాహిత్యం, స్థల చరిత్రలు, బాల సాహిత్యం మొదలగు వివిధ సాహిత్య ప్రక్రియలలో రచనలు చేశారు. ఈ రచనలపై పలువురు విద్యార్థులు పరిశోధనలు చేస్తున్నారు. ఇప్పటికి వీరి రచనలపై వివిధ విశ్వ విద్యాలయాలలో ఆరు సిద్ధాంత గ్రంథాలు రూపొందినవి.

# బెల్లంపల్లి అటవి డివిజన్ లో దేవాపూర్ రేంజ్ ను కలపాలి





**రెగ్యులర్ ఐ.ఎఫ్.ఎస్ అధికారిని నియమించాలి..**
**కోనోకార్పస్ చెట్లను వెంటనే తొలగించాలి..**
**ఎంసిపిఐ(యు)పార్టీ జిల్లా కమిటి**

**బెల్లంపల్లి,నవంబర్ 05(సూర్యరేఖ)** బెల్లంపల్లి అసెంబ్లీ నియోజక వర్గంలో గల బెల్లంపల్లి అటవీ డివిజన్ లోని దేవాపూర్ అటవీ రేంజ్ ను బెల్లంపల్లి డివిజన్ లో విలీనం చేయాలని,కోనోకార్పస్ మొక్కలను వెంటనే తొలగించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,జిల్లా అటవిశాఖ కన్జర్వేటర్ శాంతారం,అటవిశాఖ జిల్లాకార్యాలయంలో సూపరింటెండెంట్ మల్లయ్యలకు ఎంసిపిఐయు పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్,సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ...బెల్లంపల్లి అటవీ డివిజన్ రాష్ట్రం లోనే అన్నింటికన్నా పెద్ద డివిజన్ గా పేరు ఉండేదని,ఈ డివిజన్ లో తిర్యాని,బెల్లంపల్లి, కుష్ణపల్లి,రెబ్బెన,ఆసిఫాబాద్ రేంజ్ లు ఉండేవని జిల్లాల విభజనలో భాగంగా బెల్లంపల్లి అటవీ డివిజన్ లో గల ఆసిఫాబాద్, తిర్యాని,రెబ్బెన రేంజ్ లు ఆసిఫాబాద్ జిల్లాలోకి చేర్చారని,దీంతో బెల్లంపల్లి డివిజన్ లో నేడు బెల్లంపల్లి,కుష్ణపల్లి రేంజ్ లు మాత్రమే ఉన్నాయని తెలిపారు.దీంతో ఈ డివిజన్ ఉనికి ప్రశ్నార్థకంగా మారిందని, కొందరు అధికారులు కావాలని బెల్లంపల్లి అటవీ డివిజన్ ను ఎత్తివేసేందుకు కుట్రపూరితంగా ప్రయత్నాలు చేస్తున్నట్లు మా పార్టీకి సమాచారం అందిందన్నారు.ప్రస్తుతం బెల్లంపల్లి డివిజన్ ను అనుకొని ఉన్న దేవపూర్ అటవీ రేంజ్ ఇక్కడకు 35 కిలోమీటర్ల దూరాన ఉన్న మంచిర్యాల అటవీ డివిజన్ లో ఉండడంతో వివిధ పనుల రీత్యా మంచిర్యాలకు అటవీ ఉద్యోగులు,సిబ్బంది వెళ్లాలంటే తీవ్ర ఆర్థిక వ్యయప్రయాసల తో పాటు సమయం కూడా వృధా అవుతుందని తెలిపారు. ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రాంగం వెంటనే స్పందించి బెల్లంపల్లి డివిజన్ లో దేవపూర్ రేంజ్ ను విలీనం చేయాలని కోరారు.అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా పల్లె,పట్టణాల పచ్చదనం, సుందరీకరణ కోసం కోనో కార్పస్ మొక్కలను రోడ్లకు మధ్యలోని డివైడర్ లలో,పల్లె,ప్రకృతి వనాలల, విద్యాలయాల లో తదితర స్థలాల్లో ఈ మొక్కలను నాటారని, వృక్ష శాస్త్రజ్ఞుల సైతం వీటివల్ల ఆస్తమా,చర్మ వ్యాధులతో పాటు ఇతర జబ్బులు వస్తాయని,భూగర్భ జలాలు కూడా అడుగంటుకు పోతాయని,ఇవి కొన్నిమీటర్ల లోతుకు వెళ్లడం వల్ల అండర్ గ్రౌండ్ డ్రైనేజి,పైప్ లైన్,వైరింగ్ సిస్టంలు కూడా దెబ్బతింటా యని వెల్లడించారు. విద్యాలయాల్లో వేలాది మంది విద్యార్థులు ఉంటారని,వెంటనే వీటిని తొలగించాలని, పైన పేర్కొన్న విషయాలలో స్థానిక ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంటనే స్పందించి తక్షణ చర్యలు చేపట్టాలని వేడుకున్నారు. లేనియెడల ఎంసిపిఐ(యు) పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున పోరాట కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## రైతులను అనేక ఇబ్బందులు పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం..

**ప్రారంభాలు తప్ప కొనుగోలు చేయడం లేదు..**
**రైతులు బాధపడుతుంటే పట్టించుకోని ప్రభుత్వం..**
**మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి**



**రామాయంపేట,నవంబర్05(సూర్యరేఖ)**కాంగ్రెస్ ప్రభుత్వ ంరైతులను అనేక ఇబ్బందుల కు గురి చేస్తుందని మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులను మొదటి నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తూనే ఉందని రుణమాఫీ,రైతు భరోసా పేరిట చేసిన మోసం మరువకముందే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యం తూకం వేయకుండా సెంటర్లు వద్దని ఉంచడం జరుగుతుందన్నారు.దీంతో చాలా రోజుల క్రితం ధాన్యం కోసి కేంద్రాల వద్ద అమ్మకానికి వచ్చిన రైతులు అయోమయానికి గురవుతున్నారని పేర్కొన్నారు.తూతూ మంత్రంగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం తప్ప ఎక్కడ కూడా తూకం వేయడం లేదని ఆరోపించారు.గతంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రం ఏర్పడిన రోజు నుండి తూకం వేసి రైస్ మిల్లర్లకు పంపే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. దీంతో రైతులకు కూడా ఎలాంటి ఇబ్బంది తలెత్తలేదు అన్నారు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను చిన్నచూపు చూస్తుందని పేర్కొన్నారు.రెండు రోజుల్లో వరి ధాన్యం కొనుగోలు చేయకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు రైతులతో కలిసి చేపడతామని ఆమె అన్నారు. ఒకవైపు వర్షాలు పడి తడిసిన వరి ధాన్యాన్ని మొలకలెత్తి పోతుందని, ధాన్యాలు కుప్పలు కుప్పలుగా ఎక్కడ అక్కడగా మిగిలిపోతున్నాయన్నారు.రైస్ మిల్ అలాట్మెంట్ కాలేదని చెప్పడం కాంగ్రెస్ ప్రభుత్వం ఆడుతున్న నాటకమే అన్నారు.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్లు తెరిచి రైతులను దృష్టిలో పెట్టుకొని త్వరితగతిన ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

## మున్సిపాలిటీ నాలుగో వార్డులో కులగణన సర్వే ప్రారంభం..



**రామాయంపేట,నవంబర్05(సూర్యరేఖ)** మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ నాలుగో వార్డులో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కులగణన సర్వేలో భాగంగా మంగళవారం నాలుగో వార్డులో ఇంటింటికి వెళ్లి ఎనిమినేటర్ బి.మంగమ్మ ప్రతి ఇంటికి వెళ్లి సమగ్ర కుటుంబ సర్వే చేశారు.అనంతరం స్టిక్కర్ డోర్ కు యజమానితో మాట్లాడి స్టిక్కర్ అతికించడం జరిగిందన్నారు.మళ్లీ మేము రెండు రోజుల తర్వాత వచ్చినప్పుడు మాకు ప్రభుత్వంకు సంబంధించిన అంశాలకు అన్ని వివరాలు మేము నమోదు చేసుకోవలసి ఉంటుందన్నారు.అలాగే సంబంధించిన డాక్యుమెంట్లు తీసి పెట్టుకోవాలని ఇంటి యజమాని తెలియజేయడం జరిగిందన్నారు.మాకు కేటాయించిన టువంటి సుమారు 150 ఇండ్లు స్టిక్కర్లు అతికించి వారి వివరాలను ప్రభుత్వం విధించిన గడువు వరకు పూర్తి చేస్తామని తెలిపారు.

## రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని మంద ప్రియాంక ఎంపిక..

**హర్షం వ్యక్తం చేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గంగుబాయి..**



**చేగుంట,నవంబర్ 05(సూర్యరేఖ)** మెదక్ జిల్లా చేగుంట మండల పరిదిలోని రెడ్డిపల్లి ప్రభుత్వ పాఠశాలలో చదువు తున్న మంద ప్రియాంక అండర్-17 రగ్బీ బాలికల విభాగంలో అత్యంత ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం పట్ల ప్రధానోపాధ్యాయురాలు గంగాబాయి హర్షం వ్యక్తం చేశారు.అనంతరం వ్యాయామ ఉపాధ్యాయుడు శంకర్,ఉపాధ్యాయులు మధు సూదన్,నాగరాజు, ప్రభాకర్, శ్రీదేవి, దేవయ్య, హిమబందు,గోవింద్, రాజశేఖర్, కృష్ణమూర్తి, సురేశ్, తల్లిదండ్రులు ప్రియాంకను అభినందించారు.

## రసవత్తరంగా ఉమ్మడి మెదక్ జిల్లా రగ్బీ పోటీల ఎంపికలు



**చేగుంట,నవంబర్ 05(సూర్యరేఖ)** మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జరిగిన మెదక్ ఉమ్మడి జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 14,17,19 బాల బాలికల రగ్బీ పోటీలకు మెదక్ ఉమ్మడి జిల్లా నుండి 350 మంది క్రీడాకారిణులు, క్రీడాకారులు పాల్గొనగా అందులో నుండి ప్రతిభ కనబరిచిన 36 మంది బాలికలు,36 మంది బాలురను రాష్ట్రస్తాయి పోటీలకు ఎంపిక చేయడం జరిగిందని కోచ్ కరణం గణేష్ రవికుమార్,మెదక్ జిల్లా ఎస్జీఎఫ్ కార్యదర్శి రమేష్,జిల్లా పీ.ఈ.టి ల సంఘం అధ్యక్షుడు నాగరాజు,సెలక్షన్ కమిటీ ఇన్చార్జ్ శారద తెలిపారు.అండర్ 17 బాల,బాలికల రాష్ట్రస్తాయి పోటీలు ఈనెల 10వ తేదీ నుండి 12వ తేదీ వరకు మేడ్చల్ జిల్లా కేఎల్ఆర్ క్రికెట్ గ్రౌండ్లో రాష్ట్ర ఎంపిక పోటీలు జరుగుతాయని వారు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి పాల్గొని క్రీడాకారులు క్రీడాకారునిలు ప్రతినిత్యం శ్రద్ధతో ప్రాక్టీస్ చేసి జాతీయ అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పథకాలు సాధించి చదువుకునే స్కూల్, కాలేజీ, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని,అలాగే క్రీడల వల్ల రెండు శాతం కోటతో ప్రభుత్వ ఉద్యోగ,ఉపాధి,ఉన్నత చదువులకు ఉపయోగపడుతుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా రగ్బీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మల్లీశ్వరి, సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ అధ్యక్షులు భరత్ రెడ్డి,ప్రధాన కార్యదరిది అజయ్,,రగ్బీ రెఫరీలు నవీన్, మహేష్,శ్రీనాథ్, పీ.ఈ.టి లు నరేష్, ప్రవీణ్, శేఖర్, శంకర్,నర్సింలు, సరితా,మంజుల,ప్రభు,చింటూ,తదితరులు పాల్గొన్నారు.

## కల్లు సీసాలో జల్ల పురుగులు.ఆందోళన చెందుతున్న గ్రామస్తులు



**రామాయంపేట,నవంబర్05 (సూర్యరేఖ)** మెదక్ జిల్లా రామాయంపేట మండలం కాట్రియాల గ్రామంలో కళ్ళు దుకాణంలో కళ్ళు సీసాలలో జల్ల పురుగులు వచ్చాయి. కాట్రియాల గ్రామంలో నిత్యం గ్రామస్తులు సేవించే కల్లులో జల్లపురుగు వచ్చిందని స్థానిక నర్సింలు అనే వ్యక్తి బహిరంగంగా అందరికీ కల్లు సీసాను చూపడం జరిగింది.తనకు కలు సీసాలో పై భాగంలో స్టిక్కర్ ఉండడం వల్ల తనకు కనిపించలేదని కానీ కొద్దిగా సేవించిన తర్వాత జల్ల పురుగులు కనిపించడం ఆయన తెలుపడంతో గ్రామస్తులు పెద్ద ఎత్తున కలవరం చెందడమే కాకుండా ఆందోళన వ్యక్తం చేశారు.ఈ వార్త వాట్సాప్ గ్రూప్ లో చెక్కర్లు కొట్టడంతో గ్రామస్తులు మరింత ఇబ్బంది పడుతున్నామని తెలియజేయడం జరిగింది.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి



**చేగుంట,నవంబర్05(సూర్యరేఖ)** నార్సింగి మండలంలోని కాస్లాపూర్,జప్తి శివునూర్ గ్రామాలలో దాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం ఉదయం మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో 10 సంవత్సరాలుగా అన్ని రంగాల్లో రైతులకు న్యాయం చేసిందన్నారు.అదే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రైతులు పండించిన దాన్యం కొనుగోలు చేయలేక మరోపక్క అకాల వర్షాలతో తడిసిన ధాన్యం కూడా ఇంతవరకు కొనుగోలు చేయలేదన్నారు. రైతుబంధు, రైతు భరోసా,సన్న వడ్లకు బోనస్ లేదు, ధాన్యం కొనుగోలు అసలే లేదు,రైతులకు కష్టాలే కన్నీరే మిగిలిందన్నారు.మెదక్ నియోజకవర్గంలో రైతుల ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.రైతుల ధాన్యం కొనుగోలు చేయకపోతే తాము రైతుల పక్షంగా ధర్నా రాస్తారోకాలు చేపడతామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో నార్సింగి మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## లేఔట్ క్రమబద్ధీకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

**నవంబర్ 15 నాటికి రెండవ స్థాయి లాగిన్ లో దరఖాస్తులను పూర్తి చేయాలి..**
**ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల పరిష్కారంపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి,నవంబర్05(సూర్యరేఖ)** జిల్లాలో పెండింగ్ లేఔట్ క్రమబద్ధీకరణ దరఖాస్తులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల పరిష్కారంపై అదనపు కలెక్టర్ అరుణశ్రీతో కలిసి సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. పెద్దపల్లి జిల్లాలో ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల ఎల్ 1 లాగిన్ ప్రక్రియ చివరి దశకు చేరుకుందని,పెండింగ్ ఉన్న దరఖాస్తులను వారం రోజుల లోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.రెండవ స్థాయి లాగిన్ ఎల్ 2లో ఉన్న దరఖాస్తులను నవంబర్ 15 నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. స్క్రూటినీ పూర్తి చేసుకున్న ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులకు క్రమబద్ధీకరణ ఫీజు వివరాలను దరఖాస్తుదారులకు తెలియజేసి వారిని ఫాలో అప్ చేస్తూ వేగవంతం చేయాలని తెలిపారు.ప్రభుత్వానికి క్రమబద్ధీకరణ రుసుము చెల్లించేలా చూడాలని, రుసుము చెల్లించిన దరఖాస్తుదారులకు క్రమబద్ధీకరణ ప్రొసీడింగ్స్ లను పంపిణీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్,డి.ఎల్.పి.ఓ.లు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుల గణనకు వస్తున్నా రాహుల్ గాంధీ సభకు కాంగ్రెస్ నాయకులు

**20 కాన్వాయ్ కార్లలో వెళ్లిన కాంగ్రెస్ కార్యకర్తలు**



**రామాయంపేట,నవంబర్ 05(సూర్యరేఖ)** జాతీయ కాంగ్రెస్ యువజన కమిటీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఎంతో ప్రతిష్టంగా తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సమగ్ర కులగనన కార్యక్రమాన్ని ప్రారంభించడానికి హైదరాబాదు వస్తున్న సందర్భంగా రామాయంపేట పట్టణం మండలం నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు 20 కాన్వాయ్ వాహనాల్లో తరిలి వెళ్లారు ఈ సందర్భంగా రామాయంపేట పట్టణంలోని కాలేజీ మైదానం ఆవరణ నుంచి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున కర్లీ వెళ్లారు.

## బెల్లంపల్లి సమగ్ర ఇంటింటి కుటుంబసర్వే అవగాహన కార్యక్రమం.

**ఆర్డీవో హరికృష్ణ.**



**బెల్లంపల్లి,నవంబర్ 05(సూర్యలేఖ)** బెల్లంపల్లి పురపాలక సంఘం ఆధ్వర్యంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.ఈ అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్డిఓ హరికృష్ణ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆర్డీవో పలు సూచనలు చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం నుంచి చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో సిబ్బంది చేయాల్సిన పనులను ఆర్డీవో వివరించారు.ఈ కార్య క్రమంలో మున్సిపల్ కమిషనర్, శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్ పర్సన్ శ్వేతా శ్రీధర్,కౌన్సిలర్లు,మున్సిపల్ అధికారులు,సర్వే సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన దివ్యాంగులకు ఉపకరణాలు అందేలా పటిష్ట కార్యాచరణ

**ధాన్యం కొనుగోలుకు పటిష్ట చర్యలు తీసుకోవాలి..**
**పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో దివ్యాంగులకు ఏర్పాటు చేసిన నిర్ధారణ శిబిరం..**
**ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**



**పెద్దపల్లి,నవంబర్05(సూర్యరేఖ):** జిల్లాలోని అర్హులైన దివ్యాంగులకు అవసరమైన ఉపకరణాలు అందే విధంగా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపెల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో అలింకో సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగుల పంపిణీ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక నిర్ధారణ శిబిరాన్ని తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ...నవంబర్ 5,6,7 తేదీలలో జిల్లాలో దివ్యాంగుల ఉపకరణాల పంపిణీ కోసం ప్రత్యేక నిర్ధారణ శిబిరాలను 3 అసెంబ్లీ సెగ్మెంట్లలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ప్రత్యేక నిర్ధారణ శిబిరానికి వచ్చిన ప్రతి దివ్యాంగుడికి అర్హత మేరకు అవసరమైన ఉపకారణాలు అందేలా వివరాలు పక్కాగా నమోదు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు.జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ కట్టుదిట్టంగా నిర్వహించాలని అన్నారు. కొనుగోలు కేంద్రానికి వచ్చే రైతుల వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలని,ప్రతి రోజు వడ్ల తేమ శాతం రికార్డు చేయాలని,ప్రమాణాల ప్రకారం 17 శాతం తేమ రాగానే వడ్లు కొనుగోలు చేయాలని అన్నారు.కొనుగోలు చేసిన వడ్ల వివరాలను వెంటనే ఓపి.ఎం.ఎస్ లో నమోదు చేస్తూ రైతులకు త్వరగా ధాన్యం డబ్బులు చెల్లింపులు జరిగేలా చూడాలని కలెక్టర్ సూచించారు.వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో వర్షం వస్తే రైతులకు ధాన్యం నష్టపోకుండా వెంటనే టార్పాలిన్ కవర్లు అందజేయాలని కలెక్టర్ సూచించారు.అనంతరం కమాన్ పూర్ మండలం పెరపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి,జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్,మార్కెట్ సెక్రటరీ పృధ్వీరాజ్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు

## వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన రాజ్ నారాయణ..



**రామయంపేట,నవంబర్05(సూర్యరేఖ)** మెదక్ జిల్లా రామాయంపేట మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసినటువంటి వరి కొనుగోలు కేంద్రాన్ని ఇన్చార్జి సహాయ సంచాలకులు రాజ్ నారాయణ సందర్శించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...రామాయంపేట మండల వ్యాప్తంగా 16,492 ఎకరాల్లో వరి పంట ఈ వాన కాలంలో సాగు జరిగిందన్నారు.మండల వ్యాప్తంగా 43,209 మెట్రిక్ టనుల ధాన్యం దిగుబడి వచ్చే అవకాశం ఉందన్నారు.వీటి కొనుగోలు కోసం మండల వ్యాప్తంగా 13 సెంటర్లు ప్రాథమిక సహకార సంఘాల ద్వారా రెండు కేంద్రాలు ఐకెపి కేంద్రాల ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు.జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా మంగళవారం 13 కేంద్రాల ద్వారా కొనుగోలు ప్రారంభం జరిగిందని,ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.కనీస నాణ్యత ప్రమాణాలు పాటించినట్లయితే ప్రభుత్వ మద్దతు ధర లభించే అవకాశం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి ప్రవీణ్ తో పాటుగా ప్రాథమిక సహకార సంఘం సీఈవో నర్సింలు,రైతులు పాల్గొన్నారు.

## ఒకేషనల్ విద్యార్థుల జాబ్ కేంద్రాలను పరిశీలించిన ప్రిన్సిపాల్ జ్యోతిర్మయి..



**రామయంపేట,నవంబర్ 05(సూర్యరేఖ)** మెదక్ జిల్లా రామాయంపేట ఇంటర్మీడియట్ ఒకేషనల్ విద్యార్థులకు ఆన్ జాబ్ శిక్షణతో ఎంతో ప్రయోజనం చేకూరుతుందని రామాయంపేట పట్టణ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతిర్మయి అన్నారు. మంగళవారం పట్టణంలో ఒకేషనల్ విద్యార్థులు శిక్షణ పొందుతున్న ఆన్ జాబ్ కేంద్రాలను ఆమె పరిశీలించారు.విద్యార్థుల పనితీరు పట్ల ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. కళాశాలలో ఒకేషనల్ ఎలక్ట్రికల్ విభాగానికి చెందిన విద్యార్థులు పలు మోటార్ వైండింగ్ షాపులలో శిక్షణ పొందుతున్నారు.ఆఫీస్ అసిస్టెంట్ షీప్ చెందిన విద్యార్థులు పలు బ్యాంకులలో శిక్షణ తీసుకుంటున్నారు.అట్టి కేంద్రాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ విద్యార్థులు పొందుతున్న శిక్షణ పనితీరును పరిశీలించారు.అనంతరం విద్యార్థులతో మాట్లాడి పలు వివరాలు తెలుసుకున్నారు.ఆమె వెంట కళాశాల ఒకేషనల్ అధ్యాపకులు,జంగం బాల ప్రకాష్,అశోక్ గౌడ్,శ్రీనివాస్,శ్రీదేవి ఉన్నారు.

# రూ.2 కోట్ల 20 లక్షల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

**ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**



**తుర్కయంజాల్,నవంబర్ 05(సూర్యరేఖ)** మున్సిపాలిటీలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మంగళవారం శంకుస్థాపన చేశారు. మున్సిపాలిటీలోని మన్నెగూడ 8వ వార్డు కౌన్సిలర్ మర్రి మాధవి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సీసీ రోడ్డు శంకుస్థాపనకు ముఖ్యఅతిథిగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి,తెలంగాణ రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి అనురాధ రామ్ రెడ్డి,ప్రజా ప్రతినిధులతో కలిసి హాజరై ప్రారంభించారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...**

తుర్కయంజాల్ మున్సిపాలిటీలోని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశామన్నారు.గత ప్రభుత్వ పాలకులు తుర్కయంజాల్ అధోగతి పాలు చేసి అభివృద్ధికి ఆమడ దూరంలోకి నెట్టారని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపాలిటీల అభివృద్ధికి పెద్దపీఠం వేసిందని, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కోట్లాది నిధులతో మున్సిపాలిటీలను అభివృద్ధి చేస్తారన్నారు.ఆరు గ్యారంటీలను ఒక్కొకటిగా ప్రారంభించిందని,పేదలకు మహిళల అభ్యున్నతి కోసం ప్రభుత్వం ముందడుగు వేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్ గౌడ్,టెస్కాబ్ వైస్ చైర్మన్ డిసిసిబి బ్యాంక్ చైర్మన్ కొత్త కుర్మా సత్తయ్య, మున్సిపల్ కమిషనర్ అమరేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, కౌన్సిలర్ కొత్త కుర్మా మంగమ్మ శివకుమార్, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్ కోసికె ఐలయ్య, కౌన్సిలర్లు కుంట ఉదయశ్రీ గోపాల్ రెడ్డి,మర్రి మాధవి మహేందర్ రెడ్డి,బొక్క రవీందర్ రెడ్డి,భాస్కర్ చారి,భద్రయ్య, సామా భీమిరెడ్డి, దాసరి సుధాకర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

## జర్నలిస్టును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పద్మ



**రామాయంపేట,నవంబర్05(సూర్యరేఖ)** రామాయంపేట జర్నలిస్టు రాగి లింగం తల్లి లక్ష్మి మరణించగా మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి పరామర్శించారు.రామాయంపేట మండలం రాయిలాపూర్ లో అంత్యక్రియలు నిర్వహించారు. పద్మదేవేందర్ రెడ్డి,లింగం కుటుంబ సభ్యులను ఓదార్చారు.అనంతరం రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు.ఆమె పెంట రామాయంపేట మున్సిపల్ చైర్మన్ జితేందర్ గౌడ్,సొసైటీ చైర్మన్ బాజ చంద్రం, టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షులు శంకర్ దయాళ్ చారి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డిజీ శ్రీనివాస్ శర్మ,సంక్షేమ కమిటీ సభ్యులు కంది శ్రీనివాస్ రెడ్డి,శ్రీధర్, నాయకులు ఉమామహేశ్వర్,నర్సాగౌడ్, సత్యనారాయణ,తదితరులున్నారు.

## సీఎం చిత్రపటానికి బీసీ ఉద్యోగుల పాలాభిషేకం



**రాజేంద్రనగర్,నవంబర్ 04** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం అగ్రికల్చర్ యూనివర్సిటీకి బడుగు బలహీన వర్గాల వ్యక్తిని ఉపకులపతిగా ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య ను నియమించడానికి బీసీ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలన భవనం ముందు మంగళవారం బీసీ ఉద్యోగుల సమక్షంలో భారీ సంఖ్యలో ఉద్యోగులు పాల్గొని సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసారు.ఈ సందర్భంగా బీసీ ఉద్యోగులు మాట్లాడుతూ...సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పటి నుండి బీసీలకు పెద్ద పేట వేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బిక్షపతి,ప్రధాన కార్యదర్శి దశరథ్, రమేష్, కృష్ణ, సంతోష్, జనార్దన్, మహిళా ఉద్యోగులు నాన్ టీచింగ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

# సదర్ పండుగను రాష్ట్ర పండుగగా గుర్తించడం గర్వకారణం



**సీఎం రేవంత్,మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటాలకు పాలాభిషేకం..**

**పెద్దపల్లి,నవంబర్05 (సూర్యరేఖ)** యాదవుల సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సదర్ పండుగను రాష్ట్ర పండుగగా గుర్తించినందుకు సీఎం రేవంత్ రెడ్డి,రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చిత్రపటాలకు మంథని మండల అఖిల భారత యాదవ మహాసభ సంఘం ఆధ్వర్యంలో వారి చిత్ర పటాలకు మంగళవారం మంథని అంబేద్కర్ చౌక్ వద్ద పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా యాదవ సంఘం మండల అధ్యక్షుడు పర్షవేన మోహన్ యాదవ్ మాట్లాడుతూ...సదర్ పండుగ వేడుకలను రాష్ట్ర పండుగగా మార్చి,గుర్తింపు తీసుకురావడానికి ప్రత్యేకమైన కృషి చేసిన రాష్ట్ర మంత్రి వర్గానికి,సీఎం కు సహకరించిన అందరికీ మంథని యాదవ సంఘం తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నమన్నారు.ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు మోహన్ యాదవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఉడుత పర్వతాలు యాదవ్,మండల ఉపాధ్యక్షులు కనగంటి ఓదెలు యాదవ్,ప్రధాన కార్యదర్శి భాషా అశోక్ యాదవ్,సీనియర్ నాయకులు పెరవేన లింగయ్య యాదవ్,జాగరి సదానందం యాదవ్,చిన్నవేనా సదానందం యాదవ్,మండల యూత్ సెక్రెటరీ గడ్డి కుమార్ యాదవ్,కావటి సతీష్ యాదవ్,కావటి సందీప్ యాదవ్,కావేటి భూమయ్య యాదవ్,మద్దెల రాజయ్య యాదవ్,కావటి సమ్మయ్య యాదవ్,ఒగ్గు రమేష్ యాదవ్, కనవిన కుమార్ యాదవ్,కనవేనా ఓదెల యాదవ్,పర్శవెన ఓదేలు యాదవ్,మిర్యాల శ్రావణ్ యాదవ్,ధోరగొర్ల శీను యాదవ్,దాసరి చంద్రమోహన్ యాదవ్,అప్పాల అశోక్ యాదవ్,కనవేన స్వామి యాదవ్,పర్షవేన సదానందం యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## నేడు పెద్దపల్లిలో మెగా జాబ్ మేళా..

**జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు.**

**పెద్దపల్లి,నవంబర్05(సూర్యరేఖ)** జిల్లాలోని నిరుద్యోగ యువకులకు హైదరాబాద్ లోని కేఎల్ టెక్నికల్ సర్వీసెస్ లో ఉద్యోగాలు కల్పించుటకు పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రూమ్ నెంబర్ 225 లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు ఒక ప్రకటనలో తెలిపారు.కేఎల్ టెక్నికల్ సర్వీసెస్ హైదరాబాద్ లో 50వేర్ హౌస్ అసిస్టెంట్,ఇతర పోస్ట్ లు ఖాళీలు ఉన్నాయని,పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని,వీరి వయస్సు 18 నుంచి 25 ఏళ్లు లోపు ఉండాలని తెలిపారు.ఈ కంపెనీలో చేరిన వారికి వేతనం నెలకు 16వేలు ఉంటుందని,ఆసక్తి ఉన్నవారు బుధవారం 4 తేదీ ఉదయం 11 గంటలకు సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో సమీకృత జిల్లా కలెక్టరేట్ కు వచ్చి తమ పేరు నమెదు చేసుకోవాలని సూచించారు.మరిన్ని వివరాలకు 70931 72221,8985336947,8121262441 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు ఆ ప్రకటనలో తెలిపారు.

# ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి సాటి మనిషి ప్రాణాలు కాపాడాలి









**అదనపు జిల్లా జడ్జి ఆంజనేయులు,పదకొండవ కోర్టు మేజిస్ట్రేట్ నీలమ్మలు**

**రాజేంద్రనగర్,నవంబర్ 05** ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి సాటి మనిషి ప్రాణాలను కాపాడాలని అదనపు జిల్లా జడ్జి ఆంజనేయులు, పదకొండవ కోర్టు మేజిస్ట్రేట్ నీలమ్మలు అన్నారు. మంగళవారం రక్తదాన క్యాంపును వారి పిలుపు మేరకు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. అన్ని దానాల్లో కన్నా రక్తదానం ఎంతో గొప్పదని వ్యాఖ్యానించారు. సాటి మనిషి ప్రాణాలను కాపాడటానికి ఈ రక్తదానం ఎంతో కీలకమైందని వివరించారు. ఆరోగ్యంగా ఉన్న వారంతా ఎలాంటి అపోహలకు గురికాకుండా రక్తదానం చేయాలని కోరారు. మనం చేసే రక్తదానంతో ఆపదలో ఉన్నవారి ప్రాణాలను కాపాడవచ్చున్నారు. అత్యవసర సమయాల్లో రక్తం అందక ఎంతో మంది ప్రాణాలను కొల్పొతున్నారనే విషయాన్ని అందరూ గ్రహించాలన్నారు. రక్తదానం చేయడం ద్వారా ఎలాంటి వ్యాధులు వ్యాపించవన్నారు. మనం ఇచ్చే ప్రతి రక్తపు బొట్టు ఆపద సమయాల్లో ఉన్నవారికి ఎంతో ఉపయోగ పడుతుందని,యువత రక్తదానం చేసేందుకు ముందుకురావా లన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్. వెంకట్‌రెడ్డి,కార్యదర్శి టీఎల్ శ్రీధర్‌రెడ్డి,ఉపాధ్యక్షులు వెంకట్రామ్,డోనర్స్ సూపరిండెంట్ రవీందర్, కానిస్టేబుళ్లు రవీందర్,చంద్రయ్య, న్యాయవాదులు లక్ష్మయ్య,నిరంజన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, జీ.వెంకటేష్,సిద్దేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# హత్యాయత్నాలకు, బెదిరింపులకు పాల్పడితే పీడీ యాక్టే

**బెదిరింపులకు పాల్పడిన వ్యక్తిపై రౌడీషీటర్ పై పీడీ యాక్ట్..**
**పీడీ యాక్ట్ అమలుకు చట్ట వ్యతిరేక కార్యకలాపాలు పాల్పడుతున్న మరి కొంతమంది జాబితా సిద్ధం..**
**రామగుండం సీపీ ఎం.శ్రీనివాస్**



**పెద్దపల్లి,నవంబర్05 (సూర్యరేఖ)** ప్రజలను,రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులను భయభ్రాంతులకు,ఇబ్బందులకు గురి చేస్తూ హత్యాయత్నం,అక్రమ ప్రవేశం,బెదిరింపులు,దాడులు వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన గుంజపడుగు గ్రామం,మంథని మండలం, పెద్దపల్లి జిల్లా ప్రాంతానికి చెందిన కుంట శ్రీనివాస్ పై రామగుండం పోలీసులు పీడీయాక్టును జారీ చేశారు. ఈ మేరకు కమిషనర్ ఎం.శ్రీనివాస్ జారీచేసిన పీడీయాక్ట్ ఉత్తర్వులను మంచి ర్యాల పట్టణ ఇన్స్ స్పెక్టర్ ప్రమోద్ రావు నిందితుడికి ఆదిలాబాద్ జిల్లా జైలులో అందజేసి చర్లపల్లి జైలుకు తరలించారు. పీడీ యాక్ట్ అందుకున్న నిందితుడు గత కొన్ని నెలలుగా మంచిర్యాల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో హత్యాయత్నం, భూకబ్జాలకు పాల్పడడం, అక్రమంగా ఇతరుల ఆస్తిలోకి ప్రవేశించడం, బెదిరింపులకు,దాడులకు పాల్పడడంతో 4 కేసులు నమోదు చేశారు. ఆ కేసులలో అరెస్ట్ చేసి జైలుకు తరలించడం జరిగిందని పోలీసులు తెలిపారు. గతంలో రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో హత్య కేసులో జైలుకు వెళ్ళిన అతని నేర ప్రవృత్తి తీరులో మార్పు రాకపోవడంతో నిందితుడిపై పీడీ యాక్ట్ నమోదు చేయడం జరిగిందని పోలీస్ కమీషనర్ తెలిపారు. గ్రూప్ లుగా ఏర్పడి గొడవలకు పాల్పడి శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలిగించే చర్యలకు పాల్పడిన,హత్యయత్నాలకు,హత్యలకు పాల్పడిన నిందితులు,అక్రమ ఫైనాన్స్,గంజాయి అక్రమ రవాణా చేసే వారు,పేకాట,పీడీయస్ రైస్ అక్రమ రవాణా, భూకబ్జాలకు పాల్పడే,వైట్ కాలర్ అఫెండార్స్ జాబితా సిద్ధం చేయడం జరిగిందని త్వరలో వారిపై పీడీ యాక్ట్ అమలు చేస్తాం అని తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది, సహించేది లేదని వారిపై చట్టపరమైన చర్యలతో పాటు పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేయడం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ హెచ్చరించారు.

# హిందూ దేవాలయంపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**దేవాలయాలపై దాడులు దారుణం:**
**దోషులను కఠినంగా శిక్షించాలి..**
**ఎమ్మెల్సీ రహమత్ బేగ్**

**రాజేంద్రనగర్,నవంబర్ 04** దేవతల విగ్రహాలపై జరుగుతున్న వరుస దాడులను రాజేంద్రనగర్ ఎంఐఎం ఇన్చార్జ్,ఎమ్మెల్సీ రహమత్ బేగ్ తీవ్రంగా ఖండించారు. మంగళవారం శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కాలనీ హనుమాన్ దేవాలయంలోని నవగ్రహాలపై దుండగులు దాడి చేసి ధ్వంసం చేయడం హేయమైన చర్యగా పేర్కొన్నారు. ఎంఐఎం అధినేత అసలుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు దేవాలయాలపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ మంగళవారం సులేమాన్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నవాజ్ నివాసంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రహమత్ బేగ్ మాట్లాడుతూ... ఈ మధ్య తరచూ దేవాలయాలపై జరుగుతున్న దాడుల కారణంగా రాష్ట్రంలో శాంతియుత వాతావరణం లేకుండా పోతుందన్నారు. దేవాలయాలపై జరుగుతున్న దాడులను అరికట్టాల్సిన అవసరం ఉందన్నారు. హిందూ ముస్లిం సిక్ ఈ సాయి అందరం ఒక్కటే అన్నారు. అక్కడి పరిస్థితిని స్థానికులను,పోలీసులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న హిందూ దేవాలయాలు, మసీదులు,చర్చిలు ఉన్న చోటా సీసీ కెమెరాల నిఘాను మరింత రెట్టింపు చేయాలని అన్నారు. నిందితులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సులేమాన్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నవాజ్ భాయ్, ఎంఐఎం




సీనియర్ నాయకుడు మహమ్మద్ ముర్తుజా అలీ లు పాల్గొన్నారు.

## విగ్రహాలపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకునేలా చొరవ చూపుతా..

**విగ్రహాల ధ్వంసాన్ని ఖండించిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్**





**రాజేంద్రనగర్,నవంబర్ 05** శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఎయిర్ పోర్ట్ కాలనీలోని హనుమాన్ దేవాలయంలో నవగ్రహాల విగ్రహాలను ధ్వంసాన్ని రాజేంద్ర నగర్ నియోజక వర్గం శాసనసభ్యులు టి.ప్రకాష్‌గౌడ్ తీవ్రంగా ఖండించారు. విగ్రహాల ధ్వంసం గురించి తెలుసుకున్న ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ స్థానిక నాయకుల తో కలిసి సంఘటన ప్రాంతాన్ని పరిశీలించారు. సంఘటన తీరును గురించి పోలీసులను, స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...విగ్రహాల ధ్వంసం సరైంది కాదన్నారు. ఈ మేరకు చర్యలు తీసుకునేలా పోలీసులతో చర్చించడం జరుగుతుందని వివరించారు.

## నన్ను చూడు..నా అందం చూడు

**అద్దంలో ప్రతిబింబం చూసి మురిసిపోతున్న ఊర పిచ్చుక..**



**రామయంపేట,నవంబర్ 05(సూర్యరేఖ)** అందాన్ని అద్దంలో చూసుకోవడం, మురిసిపోవడం కేవలం మనిషి కి మాత్రమే సాధ్యమవుతుంది..కానీ ఊరి పిచ్చుక ఓ ద్విచక్ర వాహనానికి ఉన్న అద్దంలో తన ప్రతిబింబాన్ని చూసుకొని మురిసిపోతున్నట్లు కనిపిస్తుంది. సుమారు కొన్ని నిమిషాల పాటు అలాగే తన అందాన్ని అద్దంలో చూసుకుంటూ ఊర పిచ్చుక అద్దం పైనే వాలిపోవడం పట్ల పలువురు ఆసక్తిగా గమనించారు.

## మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి..

**వనంపల్లి జైపాల్ రెడ్డి**




**రాజేంద్రనగర్,నవంబర్ 04** మున్సిపల్ కార్యాలయాలలో అన్ని విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ,ఔట్ సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసి కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్,ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి డిమాండ్ చేసారు. మంగళవారం రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని మండల కార్యదర్శి టి.ఆనంద్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ...భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని చెప్పడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలన్నారు. కార్మికుల అందరిని పర్మినెంట్ చేసేంతవరకు కనీస వేతనం రూ.26 వేల అమలు చేయాలన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు కూడా పెంచాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. కార్మికులకు క్యాజువల్ లీవ్ లు అమలు చేయాలన్నారు. అదేవిధంగా జాతీయ పండుగ సెలవులను ఇవ్వాలన్నారు. పారిశుద్ధ్యం పనులు చేస్తున్నటువంటి కార్మికులని చిన్న చూపు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల సమస్యలను పరిష్కరించాలని అన్నారు.

## పోగొట్టుకున్న ఫోను అప్పగించిన కుకునూరుపల్లి ఎస్సై పి.శ్రీనివాస్




**సిద్ధిపేట,నవంబర్ 05 (సూర్యరేఖ)** గజ్వేల్ మండలం కొడకండ్ల గ్రామానికి చెందిన తలారి స్వామి గత నెలలో తన ఫోను పోగొట్టుకోవడంతో కునూరుపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కెయిర్ పోర్టల్ లో కేసు నమోదు చేసి మంగళవారం పోర్టల్ ద్వారా పోయిన ఫోన్ ను గుర్తించిన కుకునూరుపల్లి ఎస్సై తిరిగి తలారి స్వామికి అప్పగించడం జరిగింది. ఫోను తిరిగి అప్పగించినందుకు స్వామి పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారానే రైతులకు మద్దతు ధర

**సిద్దిపేట,నవంబర్ 05(సూర్యరేఖ)** రైతులు పండించిన ధాన్యముకు మద్దతు ధర కొనుగోలు కేంద్రాల ద్వారానే లభిస్తుందని పిఎసిఎస్ వైస్ చైర్మన్ పిష్క అమరేందర్ డైరెక్టర్ నరసింహచారి అన్నారు.కుకునూర్ పల్లి మండల కేంద్రంతో పాటు మంగోల్,లకుడారం గ్రామాలలో మంగళవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను కాంగ్రెస్,బీఆర్ఎస్ మండల నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా పి.అమరేందర్,విరుపాక శ్రీనివాస్ రెడ్డిలు మాట్లాడుతూ. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని తెలిపారు.దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని,ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు.అలాగే సన్నాలకు రూ.500 బోనస్ గా ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కుకునూర్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విరుపాక శ్రీనివాస్ రెడ్డి,కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎంపిటిసిల రాష్ట్ర మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్,సిద్దిపేట జిల్లా వైశ్య సంఘం అధ్యక్షుడు కాసం నవీన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రెడ్డమైన రవీందర్,రవి,మాజీ మంగోల్ సర్పంచ్ పుల్లోజు కిరణ్ కుమార్ చారి,మాజీ ఎంపీటీసీలు భూములు గౌడ్, ఇండ్ల కనకయ్య ముదిరాజ్,తూం మహేందర్, కొప్పునూరి వీరేశం తూం శ్రీకాంత్ రెడ్డి,బిసి జిల్లా అధ్యక్షులు కందూరి ఐలయ్య, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లం ఐలయ్య,పుల్లోజి సుదర్శన్ చారి, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కొంతం కరుణాకర్, గౌటి సంపత్,గ్యారమైన స్వామి,తాడూరు రమేష్ మంగోల్ శీను,హాజీ,తదితరులు పాల్గొన్నారు.



## హైదరాబాద్‌లోనూ డిజిటల్ అరెస్ట్

**హైదరాబాద్ :** దేశవ్యాప్తంగా సైబర్ నేరస్తులు డిజిటల్ అరెస్టులను నమ్ముకున్నారు. ఈ డిజిటల్ అరెస్టుల పేరుతో గంటల వ్యవధిలో కోట్లు సంపాదించేస్తున్నారు. డిజిటల్ అరెస్ట్ ల పై స్వయంగా ప్రధాని మోదీ సైతం స్పందించారు. డిజిటల్ అరెస్టుల పేరుతో ప్రజలను హింసిస్తున్న సైబర్ నేరగాళ్లతో జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు.తాజాగా హైదరాబాద్‌కు చెందిన ఒక మహిళను డిజిటల్ అరెస్టు అంటూ రోజంతా హింసించారు. మిథిలానగర్, గాజులరామారం ప్రాంతానికి చెందిన ఒక మహిళ 3.4 లక్షలు మోసగాళ్లకు కోల్పోయినట్లు సమాచారం. ఆమెను డిజిటల్ అరెస్టులో ఉంచి, ఎండీఎమ్ఎ (ఓఆఓం) డ్రగ్ కేసులో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని బెదిరించారని సైబర్ క్రైమ్ పోలీసులు తెలిపారు. జ్యోతి రెడ్డి అనే మహిళ నవంబర్ 2న సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆమెకు ఒక అపరిచిత వ్యక్తి కాల్ చేసి, ఆమె పేరుపై పార్శిల్లు ఉన్నాయని, అందులో నిషేధిత వస్తువులు ఉన్నాయని, డ్రగ్స్, పాస్‌పోర్ట్‌లు ఉన్నాయని పేర్కొంటూ ఫోన్ చేశారు.తదుపరి, సునిల్ కుమార్ అనే వ్యక్తి ఢిల్లీకి చెందిన వసంత్ కుంజ్ పోలీస్ స్టేషన్ నుంచి అధికారిగా ఫోన్ చేసి, విషయం స్పష్టంగా తెలుసుకునేందుకు వాట్సాప్‌లో చర్చ కొనసాగింది. తరువాత ఒక సీనియర్ అధికారి, అనిల్ యాదవ్ పేరిట ఇంకో వ్యక్తి ఆమెను బెదిరించారు. దీనివల్ల జ్యోతి పరిస్థితి అత్యంత ప్రమాదకరమని భావించారు. ఈ విధంగా, ఆమె భర్తను కూడా సంప్రదించకుండా, తన కుటుంబాన్ని కూడా ఇబ్బందులకు గురి చేస్తారని బెదిరించారు.ఒకటిన్నర లక్షకు పైగా డబ్బును ఆమె తొలుత ట్రాన్స్‌ఫర్ చేయగా, అదనంగా మరో రూ. 1.5 లక్షలు తీసుకున్నారు. మొత్తంగా ఆమె ఇలా రూ. 3.4 లక్షలు కోల్పోయారు. సైబర్ క్రైమ్ పోలీసు విభాగం జ్యోతి ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించింది.ఈ ఘటన పై సైబర్ క్రైమ్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.సైబర్ క్రైమ్ సమాచారం కోసం 1930 నెంబర్ ద్వారా సహాయం పొందవచ్చు.

## మహాత్మా మన్నించు

**హైదరాబాద్ :** దీపావళి సందర్భంగా కొందరు యువకులు అత్యుత్సాహం ప్రదర్శించారు. ఏకంగా మహాత్మాగాంధీ విగ్రహం నోట్లోనే టపాసులు పెట్టి కాల్చారు. ఇది వైరల్ కాగా తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. ఈ క్రమంలో పశ్చాత్తాపపడిన యువకులు అదే మహాత్ముని విగ్రహానికి పూలదండలు వేసి క్షమాపణలు చెప్పారు. ఈ వీడియో సైతం వైరల్‌గా మారింది. వివరాల్లోకి వెళ్తే.. దీపావళి పండుగ రోజున హైదరాబాద్ బోయినపల్లిలో ఉన్న గాంధీ విగ్రహం వద్ద కొందరు యువకులు హల్చల్ చేశారు. మహాత్ముని నోట్లో టపాసులు పెట్టి కాల్చారు. అంతేకాకుండా దీన్ని వీడియో తీసి సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఇది వైరల్ కావడంతో సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి. మహాత్ముని అవమానించారంటూ సదరు యువకులపై పలువురు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారుఈ క్రమంలో యువకులు తీరు మార్చుకున్నారు. తాము చేసిన పనికి పశ్చాత్తాపపడ్డారు. గాంధీజీ విగ్రహానికి పూలదండలు వేసి మరీ క్షమాపణలు కోరారు. 'తెలిసీ తెలియక దీపావళి రోజున గాంధీ విగ్రహం వద్ద తప్పు చేశాం. మహాత్మాగాంధీ మాకు గౌరవం. క్షమించండి.' అని వేడుకున్నారు. ఈ మేరకు ఓ వీడియోను సైతం విడుదల చేశారు. తమ పిల్లలను క్షమించాలని.. ఇలాంటివి పునరావృతం కాకుండా చూసుకుంటామని వారి తల్లిదండ్రులు సైతం క్షమాపణలు కోరారు.

## మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థల పరిశీలన..

**జిల్లా వైద్యాధికారి శ్రీరామ్**

**నిజాంపేట,నవంబర్05(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని నూతనంగా నిర్మించబడ్డ ఆరోగ్య ఉప కేంద్రాన్ని మంగళ వారం జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించబడ్డ ఆరోగ్య ఉపకేంద్రం పల్లె దవాఖాన పనులు పూర్తయ్యాయన్నారు.త్వరలనే మంత్రి,ఎంపీ, ఎమ్మెల్యేల చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేస్తామన్నారు. హాస్పటల్ కు ఆయుష్మాన్ భారత్ కింద డాక్టర్ ను నియమించామని,అలాగే మండల కేంద్రానికి నూతనంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి గత సంవత్సరం రూ.1 కోటి 43 లక్షలు మంజూరు అయ్యాయని,ఇప్పటి ధరల రీత్యా రూ.2 కోట్ల 45 లక్షలు మంజూరు అయ్యాయని తెలిపారు. జిల్లా కలెక్టర్,దృష్టికి తీసుకువెళ్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు టెండర్లు ప్రక్రియను ప్రారంభించి త్వరలోనే నూతన హంగులతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నిర్మించుకునేలా చర్యలు చేపడతామ న్నారు.అలాగే నూతనంగా



నిర్మించబడ్డ పల్లె దవఖానను త్వరలోనే గ్రామ ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మారం ఆసుపత్రి డాక్టర్ హరిప్రియ, డాక్టర్ సాయి కృష్ణ,వెంకటేశ్వర్లు,ఏఎన్ఎం బాలమణి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పంజా మహేందర్, నసీరుద్దీన్, మాజీ సర్పంచ్ కొమ్మటసత్యనారాయణ,వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, గుమ్మల అజయ్,శ్రీకాంత్ గౌడ్,సర్వేర్ ప్రశాంత్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

**లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపడతాం..**

**నిజాంపేట,నవంబర్05(సూర్యరేఖ)** మండల కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల కొరకై స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు కొబ్బరికాయలు కొట్టి 10 రోజులు గడుస్తున్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం దారుణమని బిజెపి పార్టీ మండల అధ్యక్షులు చంద్రశేఖర్,జిల్లా ఉపాధ్యక్షులు తీగల శ్రీనివాస్ గౌడ్ లు అన్నారు.ఈ మేరకు మంగళ వారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మెదక్ ఎమ్మెల్యే మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో కొబ్బరికాయలు కొట్టి పది రోజులు గడుస్తున్న కొనుగోలు కేంద్రాల ప్రారంభించకపోవడం దారుణమన్నారు.ఈ అకాల వర్షాలకు రైతన్న రోడ్లపై ఎండబోసిన వరి ధాన్యం తడిసి ముద్దయి మొలకలు వచ్చాయని రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం రైతుల పాలిట శాపంగా మారిందని,గత ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడా



వ్యవహరిస్తుందన్నారు. ఇకనైనా అధికారులు స్పందించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వసతులు కల్పించి త్వరితగతిన కొనుగోలు కేంద్రాలను ప్రారంభించే లా చూడాలని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించడం జరిగింది.లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ రైతులకు అండగా ఉంటూ ముందు ముందు రాస్తారోకోలు ధర్నాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నరేష్, మండల ఉపాధ్యక్షులు సిద్దరాంరెడ్డి బూత్ అధ్యక్షులు పోచయ్య మ్యాకల రమేష్,దుర్గోళ్ల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎన్నిక..

**సిద్దిపేట,నవంబర్ 05 (సూర్యరేఖ)** సిద్దిపేట జిల్లా కుకునూ రుపల్లి మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల లో 7వ తరగతి చదువుతున్న ఎండి అబ్దుల్ రెహమాన్ మంగళవారం హుస్నాబాద్ లో జరిగినటు వంటి ఎస్ జిఎఫ్ ఉమ్మడి మెదక్ జిల్లా హ్యాండ్ బాల్ అండర్ 14 బాలుర విభాగంలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు .ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బచ్చల సత్తయ్య, పిడిరాజ్ కుమార్‌లు మాట్లాడు తూ...భవిష్యత్తులో ఈ పాఠశాల నుండి జాతీయస్థాయి క్రీడలు ఆడే విధంగా విద్యార్థులను తయారుచేస్తామని తెలిపారు. రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ క్రీడా పోటీలకు ఎన్నికైన విద్యార్థికి కుకునూ రుపల్లి మాజీ సర్పంచ్ పోల్కం ఓపల్లి జయంతి నరేందర్ శుభాకాంక్షలు తెలియజేశారు.



## జాయింట్ కలెక్టర్ నగేష్ ను కలిసిన భారతీయ కిషన్ సంఘ్ సభ్యులు..



**నిజాంపేట,నవంబర్05(సూర్యరేఖ)** భారతీయ కిసాన్ సంఘ్ మెదక్ జిల్లా వారి ఆధ్వర్యంలో నూతనంగా నియమితులైన జాయింట్ కలెక్టర్ నగేష్ ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...వరి కోతల కోసి నెలరోజులు గడిచిన కానీ ఎక్కడా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం లేదని కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని తెలిపారు.రైతులకు సరిపడా తాటిపత్రిలు అందించాలన్నారు.క్వింటలకి రూ.500 బోనస్ ఇవ్వాలని,రైతులు కాంటా చేసిన 24 గంటల లోపే రైతులకు డబ్బులు చెల్లించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘ్ జోనల్ అధికారి రాజా శ్రీకాంత్ రెడ్డి,ఉపాధ్యక్షులు కుమ్మరి లింగం,సహాయ కార్యదర్శి రాజేశ్వర్ రెడ్డి,తోట నర్సింలు, శ్రీనివాసరావు, గోపాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## సర్టిఫికెట్లలో పేరు మార్పునకు సర్కారు అంగీకారం.

**జగిత్యాల :** చిన్న వయసులో పెట్టిన పేర్లు ఆధునికంగా లేవని భావించి గెజిట్ నోటిఫికేషన్ ద్వారా పేరు మార్చుకున్న వారికి హైకోర్టులో ఊరట లభించిందని తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,న్యాయవాది హరి ఆశోక్ కుమార్ తెలిపారు.మార్చుకున్న పేర్ల తో కొత్తగా ధ్రువపత్రాలు జారీ చేసేందుకు ప్రభుత్వం అంగీకరించిందన్నారు.పేర్లు మార్చుకున్నప్పటికీ ఎస్.ఎస్.సీ,ఇంటర్మీడియట్ సర్టిఫికెట్లలో పాత పేర్లు మార్చి కొత్త పేర్లు మార్చి కొత్తగా సర్టిఫికెట్లు జారీ చేయడాన్ని నిషేధిస్తూ జారీ అయిన జీ ఓ.నెంబర్.1263 ని సవాలు చేస్తూ వి.మధుసూదన్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ వేస్తూ ఆ జీవో లోని సెక్షన్ (సి)రూల్1,2,3 లను కొట్టేయాలని కోరారు.దీనిపై చీఫ్ జస్టిస్ ఆలోక్ ఆరాధే,జస్టిస్ జే.శ్రీనివాస్ రావుల ధర్మాసనం విచారణ చేపట్టింది.చట్టబద్ధంగా పేరు మార్చుకున్న తర్వాత కొత్త సర్టిఫికెట్లు జారీ చేయడానికి ఇబ్బంది ఏమిటని రాష్ట్ర ప్రభుత్వంను హైకోర్టు ప్రశ్నించింది.ఈ సందర్భంగా 'జిగ్యా యాదవ్ వర్సెస్ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఉదాహరించింది.రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాది ఎస్.రాహుల్ రెడ్డి సమాధానం ఇస్తూ సుప్రీంకోర్టు తీర్పునకు కట్టుబడి ఉంటామని తెలిపారు.నిబంధనల ప్రకారం పాత పేరు మార్చి కొత్త సర్టిఫికెట్లు అందజేస్తామని హైకోర్టుకు నివేదించారని పాత పేరు మార్చుకున్న వారి సమాచారం కోసం హరి ఆశోక్ కుమార్ వివరించారు.

## ప్రతి ఒక్క రైస్ మిల్లర్లు ప్యాడిని దిగుమతులు చేసుకోవాలి

**జగిత్యాల :** ప్రస్తుత సీజన్ లో ప్రతి ఒక్క రైస్ మిల్లర్లు ప్యాడిని దిగుమతులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఆదేశించారు.మంగళవారం రోజున కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా రైస్ మిల్లర్ల తో సమావేశం నిర్వహించారు. ముందుగా రా రైస్ మిల్లర్లు, బాయిల్డ్ రైస్ మిల్లర్లు తమ యొక్క సమస్యలను కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రూల్స్ ప్రకారం 10% బ్యాంకు గ్యారంటీ రైస్ మిల్లులకు యధావిధిగా వర్తిస్తుందని తెలిపారు. గతంలో లీడ్ బ్యాంకు మేనేజర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశం లో భాగంగా వారు చెప్పిన రూల్స్ ప్రకారం బ్యాంకు గ్యారెంటి వర్తిస్తాయని తెలిపారు. అలాగే రైస్ మిల్లర్ గతంలో చెల్లించాల్సిన బకాయి బిల్లును చెల్లింపు చేస్తామని హామీ ఇచ్చారు. అందరి సహకారంతో ప్యాడి దిగుమతి కెపాసిటీ బట్టి మిల్లర్లు రైతులకు ప్రభుత్వానికి సహకరించాలని తెలిపారు. అదనపు కలెక్టర్ బి. ఎస్.లత,డీసీవో డీఎంవో, జిల్లా అగ్రికల్చర్ ఆఫీసర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బీఎస్ఎన్ఎల్ స్పెషల్ రీఛార్జ్ ఆఫర్.. అన్‌లిమిటెడ్ కాల్స్.. 600 జీబీ డేటా..!

హైదరాబాద్ : పండుగల సీజన్ సందర్భంగా ప్రైవేటు టెలికం సంస్థలు సబ్ స్క్రైబర్స్‌కి దీపావళి సందర్భంగా ఆఫర్స్‌ని ప్రకటించారు. ఈ క్రమంలోనే ప్రభుత్వ టెలికం రంగ సంస్థ భారతీయ సంచారం నిగమ్ లిమిటెడ్ (బాఔబ) దీపావళి సందర్భంగా యూజర్లకు సరికొత్త ఆఫర్‌ని తీసుకువచ్చింది. ఈ ఆఫర్ పండుగ తర్వాత కూడా చెల్లుబాటు కానున్నది. జియో దీపావళి ఆఫర్‌తో పోలిస్తే మెరుగైన ప్రయోజనాలను అందిస్తున్నది. బీఎస్ఎన్ఎల్ దివాళీ ఆఫర్ అక్టోబర్ 28 నుంచి నవంబర్ 7 వరకు చెల్లుబాటు అవుతుంది. యూజర్లు రూ.1,9000 రీచార్జ్ ప్లాన్‌పై రూ.100 డిస్కౌంట్‌ని ప్రకటించింది. అంటే ప్లాన్ రూ.1,899 మాత్రమే అందుబాటులో ఉంటుంది.ఈ ప్లాన్‌లో అన్‌లిమిటెడ్ వాయిస్ కాలింగ్‌తో పాటు 600 జీబీ డేటాను పొందుతారు. 365 రోజుల పాటు రోజుకు వంద ఉచిత ఎస్ఎంఎస్ సైతం పొందుతున్నారు. ఈ ఆఫర్‌ని సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. దీపావళి స్పెషల్ ఆఫర్‌లో రూ.1,999 రీచార్జ్ వోచర్‌పై రూ.100 తగ్గింపు ఇస్తున్నట్లు పేర్కొంది ఏడాది పాటు 600 జీబీ డేటా, అపరిమిత కాల్స్, గేమ్స్, మ్యూజిక్ సైతం ఆస్వాదించొచ్చని పేర్కొంది. ఈ ఆఫర్ నవంబర్ 7 వరకు చెల్లుబాటవుతుందని పేర్కొంది.ఇదిలా ఉండగా.. వైశాట్ సహకారంతో బీఎస్ఎన్ఎల్ తొలిసారిగా డైరెక్ట్ టూ డైరెక్ట్ సర్వీస్‌ని విజయవంతంగా ట్రయల్ నిర్వహించింది. త్వరలో వినియోగదారులకు సిమ్‌కార్డ్ అవసరం లేకుండా నేరుగా డివైజ్ టూ డివైజ్ మధ్య ఆడియ, వీడియో కాల్స్ చేసుకునేందుకు వీలు కల్పించబోతున్నది. ఇండియా మొబైల్ కాంగ్రెస్‌లో ట్రయల్స్ సమయంలో బీఎస్ఎన్ఎల్ ఆండ్రాయిడ్ స్మార్ట్‌ఫోన్‌ని ఉపయోగించి 36వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న ఉపగ్రహ నెట్‌వర్క్ ద్వారా విజయవంతంగా ఫోన్ కాల్ చేసింది. అత్యవసర సేవలు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో ఈ సర్వీసులు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని.. చిక్కుకుపోయిన వారిని తరలించేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు విక్రయించాలి

మద్దతు ధర పొందాలి

కొనుగోలు కేంద్రాల సందర్శనలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా..

**రాజన్న సిరిసిల్ల :** రైతులు తాము పండించిన పంట ఉత్పత్తులను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపునిచ్చారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్ద బోనాల, చిన్న బోనాల, ముష్టిపల్లి, సర్దాపూర్‌లోని కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని కోరారు. ఆయా కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించామని తెలిపారు. జిల్లాలో ఐకేపీ, మెప్మా, పీఏ సీ ఎస్, డీసీఎంఎస్ విభాగాల ఆధ్వర్యంలో ఇప్పటికే 246 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని వెల్లడించారు. సీసీఐ ఆధ్వర్యంలో దాదాపు ఐదు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని తెలిపారు. వరి, పత్తి పండించిన రైతులు తమ పరిధిలోని కేంద్రాలకు పంట ఉత్పత్తులను తరలించాలని సూచించారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,